


# వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

బుధవారం,
మే 29, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



# కేసీఆర్‌ను విచారించాలి

అప్పుడే కాళేశ్వరం విషయాలు బయటకొస్తాయి..
జ్యుడీషియల్ విచారణ ఆ 3 బ్యారేజీలకే పరిమితం
ఫోన్ ట్యాపింగ్‌ను పట్టించుకుంటే కక్షసాధింపు అంటారు..
దీనిపై వాళ్లు సీబీఐ విచారణను డిమాండ్ చేయట్లేదేం!?
రాష్ట్ర చిహ్నంలో రాచరికానికి చెందిన గుర్తులు ఉండవు..
రాష్ట్ర గీతం రూపకల్పన బాధ్యత పూర్తిగా అందెశ్రీదే

**కీరవాణి విషయాంలోనూ పూర్తిగా ఆయన ఇష్టప్రకారమే.. ఢిల్లీలో మీడియాతో ఇష్టాగోష్ఠి సందర్భంగా సీఎం రేవంత్**

**జ్యుడీషియల్ విచారణ మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లకే పరిమితం. ప్రాజెక్టుల నిర్మాణ అంచనాలను గత సర్కారు పెంచిన తీరుపై దృష్టి పెడితే రాష్ట్రంలో ఏ ప్రాజెక్టు నిర్మాణం ముందుకు సాగదు. విచారణకు ఆదేశిస్తే పెండింగ్ ప్రాజెక్టుల పనులు చేయించలేం. బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఏర్పడుతుంది.**

**- సీఎం రేవంత్‌రెడ్డి**

న్యూఢిల్లీ, మే 28 : "మేడిగడ్డ బ్యారేజీ విషయంలో కేసీఆర్ అంగి, లాగు చించుకుని రోడ్డుమీద తిరుగుతూ ఏం చెప్పినా పట్టించుకోను. సాంకేతిక నిపుణుల సలహా మేరకే మరమ్మతుల విషయంలో ముందుకు వెళతాను. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం విషయంలో కేసీఆర్ అనాలోచితంగా ఎందుకు వ్యవహరించారో తెలియదు. ఆయనకు లై డిటెక్టర్ పరీక్ష చేస్తే తప్ప అసలు విషయాలు బయటికి రావు. ఇందుకు కేసీఆర్‌ను ఇంటరాగేషన్ చేయాలి" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అసెంబ్లీకి వచ్చి ఈ విషయాలు చెబుతారేమోనని అనుకుంటే ఆయన రావట్లేదని తప్పుబట్టారు. ఫోన్ ట్యాపింగ్ విచారణ తీరును తాను పట్టించుకుంటే కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులు సీబీఐ విచారణకు ఎందుకు డిమాండ్ చేయట్లేదని ప్రశ్నించారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా గాంధీని ఆహ్వానించడానికి మంగళవారం ఢిల్లీకి వచ్చిన ఆయన.. తుగ్లక్ రోడ్‌లోని తన అధికారిక నివాసంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. అనంతరం అక్కడే మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఈఎన్‌సీ మురళీధర్‌రావు పోతూ పోతూ అన్ని ఆధారాలనూ పట్టుకెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకేమైనా ఉంటే ఆయన తన మనుషులతో తెప్పించుకుంటున్నారని, సంబంధిత ఫైళ్లను చింపివేయాలని చెబుతున్నాడని మండిపడ్డారు. తప్పు జరిగిందని

(మిగతా 2వ పేజీలో)


2లో

## రాష్ట్ర చిహ్నంలో మార్పులు చేస్తే ఊరుకోం

పిచ్చోడిచేతిలో రాయిలా తెలంగాణలో పాలన..
రాష్ట్రంలో రైతులపై దాడులు జరుగుతుంటే.. ముఖ్యమంత్రి ఢిల్లీ పర్యటనలా..?
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు




### అధికార పార్టీ కోసం
## ఏ ఒక్కరినీ వదల్లేదు..
ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన వాంగ్మూలం


2లో

ఇండియా కూటమి వస్తే
## ఇంటి పెద్దకు లక్ష
పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి


2లో

## ఈడీ కేసీఆర్ ప్రస్తావన తేలేదు: కవిత లాయర్


2లో

### 3 రోజులు
### సుర్రుమనను్న ఎండలు
2-3 డిగ్రీలు పెరిగే చాన్స్
హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి
అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

## కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువతను కాపాడండి

::: సీఎస్‌కు చంద్రబాబు లేఖ
కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట ఎర
పెద్ద సంఖ్యలో కాంబోడియా వెళ్లిన తెలుగు యువకులు
వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయించిన ముఠాలు
రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్న చంద్రబాబు


2లో

## ఏపీలో కూటమి ఏర్పడ్డాక ఈసీ వైఖరి మారింది: సజ్జల ఫైర్


2లో

## హృదయం, ప్రాణం, రక్తంతో రాజ్యాంగాన్ని కాపాడుతాం: రాహుల్


2లో

# మూడు రోజులు సుర్రుమననున్న ఎండలు

### 2-3 డిగ్రీలు పెరిగే చాన్స్

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడి.. అన్ని జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్



హైదరాబాద్, మే 28 : రాగల మూడు రోజులు పగటిపూట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల మేరకు పెరిగే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రంవెల్లడించింది. మంగళవారం ఆదిలాబాద్ జిల్లా ఆర్లీలో 44.8, ఆసిఫాబాద్ జిల్లా జంబుగలో 44.3, నిర్మల్ జిల్లా కుభీర్‌లో 43.6 గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదైనట్లు చెప్పింది. అలాగే ఎండ తీవ్రత దృష్ట్యా రాగల రెండు రోజులకు అన్ని జిల్లాలకు అరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఇక నైరుతి రుతుపవనాలు రాగల 4 రోజుల్లో కేరళలో ప్రవేశించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని పేర్కొంది.

# ఈడీ కేసీఆర్ ప్రస్తావన తేలేదు: కవిత లాయర్



న్యూఢిల్లీ: ఢిల్లీ హైకోర్టులో కవిత బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రస్తావన తేలేదని కవిత తరపు న్యాయవాది మోహిత్‌రావు తెలిపారు. కొందరు కావాలని అసత్య ప్రచారం చేస్తున్నారన్నారు. ఈడీ రిపోర్టులో ఎక్కడ కూడా కేసీఆర్ పేరు రాయలేదన్నారు. బెయిల్ పిటిషన్ వాదనల సందర్భంగా ఈడీ మాగుంట రాఘవ వాంగ్మూలాన్ని మాత్రమే ప్రస్తావించిందని తెలిపారు. రాఘవ తన వాంగ్మూలంలో తన తండ్రి శ్రీనివాసులరెడ్డికి లిక్కర్ కేసులో ఉన్నవారిని పరిచయం చేశానని చెప్పినట్లు ఈడీ తెలిపిందన్నారు. కవిత బెయిల్ పిటిషన్లపై ఢిల్లీ హైకోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పు రిజర్వ్ చేశారు.

# హృదయం, ప్రాణం, రక్తంతో రాజ్యాంగాన్ని కాపాడుతాం: రాహుల్



బనస్‌గావ్: కేంద్రంలో విపక్ష 'ఇండియా' కూటమి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లపై అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తామని, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచుతామని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. భారత రాజ్యాంగాన్ని హృదయం, ప్రాణం, రక్తంతో కాపాడుతామని ప్రకటించారు. మంగళవారం ఉత్తరప్రదేశ్‌లోని బనస్‌గావ్‌లో ఎన్నికల ప్రచార సభలో రాహుల్ ప్రసంగించారు. కేవలం అంబానీకి, అదానీకి మేలు చేయడానికే ప్రధాని మోదీని భగవంతుడు భూమికిపైకి పంపించాడని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో సిద్ధాంతాల మధ్య పోరాటం కొనసాగుతోందన్నారు. ఇండియా కూటమి, రాజ్యాంగం ఒకవైపు, రాజ్యాంగాన్ని అంతం చేయాలనుకుంటున్న శక్తులు మరోవైపు ఉన్నాయని చెప్పారు. భారత రాజ్యాంగానికి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని ఉద్ఘాటించారు. దళితులకు రాజ్యాంగం తగిన గౌరవం కల్పించిందని గుర్తుచేశారు. అలాంటి రాజ్యాంగాన్ని రద్దు చేయాలని బీజేపీ కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు.



# తెలంగాణ చరిత్రను చెరిపేయడమే

### కాంగ్రెస్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్: తెలంగాణ అధికారిక చిహ్నం, అధికారిక గీతం విషయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు నాల్కల ధోరణితో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. రాచరికపు గుర్తుల పేరిట తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి చార్మినార్, కాకతీయ కళాతోరణం తొలగింపు సరికాదన్నారు. అవి వెయ్యేళ్ల సాంస్కృతిక వైభవానికి చిహ్నాలు, వెలకట్టలేని తెలంగాణ అస్తిత్వానికి నిలువెత్తు ప్రతీకలు అని అభివర్ణించారు. తెలంగాణ అధికారిక చిహ్నం నుంచి వీటి తొలగింపు తెలంగాణ చరిత్రను చెరిపేయడమేనని, నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలను గాయపరచడమేనని పేర్కొన్నారు. మంగళవారం 'ఎక్స్'లో ఆయన ఈ మేరకు పోస్టు చేశారు. ఒకపక్క రాష్ట్ర గేయంగా ఎంపిక చేసిన 'జయ జయహే తెలంగాణ' గీతంలో కాకతీయ కళాప్రభల కాంతిరేఖ రామప్ప, గోల్కొండ నవాబుల గొప్ప వెలుగే చార్మినార్ అని కీర్తిస్తూనే అధికారిక చిహ్నంలో వాటిని తొలగించి అవమానిస్తారా అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చార్మినార్ విశ్వనగరంగా ఎదిగిన హైదరాబాద్‌కు ప్రతీక అని, కాకతీయ కళాతోరణం సిరిసంపదలతో వెలుగొందిన ఈ నేలకు నిలువెత్తు సంతకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలిస్తున్న కర్ణాటక అధికారిక చిహ్నంలోనూ ఉన్న రాచరికపు గుర్తులను తొలగిస్తారా అని ప్రశ్నించారు. భారత జాతీయ చిహ్నంలోనూ అశోకుడి స్తూపం నుంచి స్వీకరించిన మూడు సింహాలున్నాయని, జాతీయ పతాకంలో దశాబ్దాలుగా ధర్మచక్రం ఉందని వివరించారు.

# సొంతంగా ముందుకెళ్లం!: సీఎం రేవంత్

## మేడిగడ్డపై నిపుణుల కమిటీ, కేంద్ర ఏజెన్సీలు చెప్పినట్లే నడుచుకుంటాం: సీఎం రేవంత్



న్యూఢిల్లీ: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ విషయంలో నిపుణుల కమిటీ, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు చెప్పినట్లే నడుచుకుంటామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ మాదిరి సొంతంగా నిర్ణయాలు తీసుకోబోమని చెప్పారు. మేడిగడ్డలో ఎంతో కొంత నీళ్లు నింపి, ఎగువన ఉన్న అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు పంపినా.. అవి ఉంటాయో, ఊడుతాయో తెలియట్లేదని వ్యాఖ్యానించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నివేదిక సైతం అన్నారం, సుందిళ్ల బ్యారేజీల పటిష్టతపై సందేహాలు వ్యక్తం చేసిందని తెలిపారు. రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, తెలంగాణ ఆవిర్భావ వేడుకలపై పార్టీ పెద్దలతో చర్చించేందుకు ఢిల్లీకి వచ్చిన సీఎం తుగ్లక్ రోడ్డులోని అధికారిక నివాసంలో మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. '80 వేల పుస్తకాలు చదివి, సొంత తెలివితేటలతో కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ చేశారు. అల్లుడు హరీశ్‌రావు వరల్డ్ రికార్డు కోసం ఆగమాగం పనులు చేశాడు. ఇప్పుడు అది కూలింది. మేడిగడ్డలో కూలిన బ్లాక్‌ను సరిచేసి నీళ్లు నిలిపితే, ఇంకెన్ని బ్లాక్‌లు కూలతాయో తెలియదు. ఒకవేళ రెండున్నర మీటర్లలో మేడిగడ్డ నింపి అన్నారం, సుందిళ్లకు నీటిని పంపితే వాటి పరిస్థితి ఏంటో తెలియదు. ఒకవేళ భారీ వరదలు వచ్చి ఎల్లంపల్లి నిండితే ఆ వరద నీరు, ఎత్తిపోసిన నీరు అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ నుంచే కిందికి పోవాలి. ఇప్పటికే 52 టీఎంసీల ఎత్తిన నీళ్లు కిందకు పోయాయి. సముద్రంలోకి పోయిన నీటికి కరెంట్ బిల్లులు కట్టాం. 80 వేల పుస్తకాలు చదివిన తెలివి అట్లుంది. కాళేశ్వరం సమస్య.. 32 పళ్లలో ఒక పన్ను విరిగితే వచ్చిన సమస్య లాంటిది కాదు. విరిగింది వెన్నెముక. మేడిగడ్డ పునరుద్ధరణ అంశంపై ఇప్పటికే మూడు కేంద్ర ఏజెన్సీలు పనిచేస్తున్నాయి. ఆ ఏజెన్సీలు ఇచ్చిన సిఫారసుల మేరకు ముందుకు వెళతాం..' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

### ప్రస్తుతానికి అంచనాలు, చెల్లింపుల జోలికి పోలేదు

'మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల వరకే జ్యుడీషియల్ విచారణ జరుగుతోంది. ఇక్కడి తప్పిదాలకు ఎవరు బాధ్యులో అది తేలుస్తుంది. ఇది కాకుండా అంచనాలు ఎందుకు తారుమారయ్యాయి, ఎస్కలేషన్ ఎంత..ఇలా కాళేశ్వరం ప్రాజెక్టు మొత్తం వ్యవహారంపై విచారణ మొదలు పెడితే అది ఇక్కడితో ఆగదు. మొత్తం ప్రాజెక్టే ముందుకెళ్లదు. అంచనాల పెంపులో అవకతవకలను విచారిస్తూ పోతే ఏ ప్రాజెక్టూ ముందుకు పోదు. ప్రభుత్వం కూడా పనులు చేయించలేదు. బిల్లులు ఇవ్వలేదు. ఒకవేళ పనులు కొనసాగిస్తే విచారణకు ఆదేశించాక కూడా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుంది. అప్పుడు ఇందులో ఏదో మతలబు ఉందని మీడియానే రాస్తుంది. అందుకే అంచనాలు, చెల్లింపుల జోలికి పోలేదు. మేడిగడ్డ అంశం తేలాక దానిపై ఆలోచిస్తాం..' అని సీఎం వివరణ ఇచ్చారు.



# ఇండియా కూటమి వస్తే ఇంటి పెద్దకు లక్ష

### పంజాబ్ ఎన్నికల ప్రచారంలో డిప్యూటీ సీఎం భట్టి

హైదరాబాద్: ఇండియా కూటమి అధికారంలోకి రాగానే దేశవ్యాప్తంగా ఇంటి పెద్ద బ్యాంకు ఖాతాలో రూ.లక్ష జమ చేస్తామని, మహిళలను మహారాణులుగా చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. మంగళవారం పంజాబ్ రాష్ట్రంలోని ఫరీద్‌కోట్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. కాంగ్రెస్ తన 55 ఏళ్ల పరిపాలనలో ఏనాడూ పూజా కార్యక్రమాలను అడ్డుకోలేదన్నారు. కాంగ్రెస్ సర్కారు ఎప్పుడూ పేదల గురించే ఆలోచిస్తుందని, బీజేపీ మాత్రం పేదలకు రూపాయి కూడా ఇవ్వకుండా అదానీ, అంబానీ వంటి కొద్దిమంది పెద్దలకు మాత్రం రూ.16 లక్షల కోట్ల రుణమాఫీ చేసిందని మండిపడ్డారు. మోదీ 10 ఏళ్ల పాలనలో రూ.100 లక్షల కోట్ల అప్పులు చేసి దేశాన్ని అప్పులకుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. తమిళనాడులో 69% రిజర్వేషన్లు అమలవుతున్నాయని, అదేవిధంగా అన్ని చోట్లా రిజర్వేషన్లు పెంచుతామని ఇండియా కూటమి చెప్పిందన్నారు.



# అధికార పార్టీ కోసం ఏ ఒక్కరినీ వదల్లేదు.. ఫోన్ ట్యాపింగ్ కేసులో సంచలన వాంగ్మూలం

హైదరాబాద్, సాక్షి: ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీ భుజంగరావు వాంగ్మూలం.. సంచలన విషయాలను బయటపెట్టింది. ప్రతిపక్షం, పాలక పక్షం అని చూడకుండా.. నాటి అధికార బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పని చేసిన ప్రతీ ఒక్కరినీ లక్ష్యంగా చేసుకుని నడిచింది ఈ వ్యవహారం. గులాబీ పార్టీకి అవసరమైన పనులు చేసి పెట్టిన భుజంగరావు.. ప్రణీత్‌రావు సహకారంతోనే ట్యాపింగ్ చేసినట్లు తేలింది. భుజంగరావు వాంగ్మూలంలోని విషయాలు యథాతథంగా.. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు ఆర్థికసాయం అందించే వారి ఫోన్ ట్యాప్ బీఆర్ఎస్ పార్టీలో ఉంటూ వ్యతిరేక స్వరం వినిపించే నేతల ఫోన్లు ట్యాప్ ట్యాపింగ్ చేసి %యూ%, టాస్క్ ఫోర్స్ సహకారంతో ముందుకు వెళ్లాం. ప్రతిపక్ష నేతలు విద్యార్థి నాయకులు, జర్నలిస్టుల ఫోన్లు ట్యాప్ చేశాం. ప్రతిపక్ష నేతల కుటుంబసభ్యుల ఫోన్లు, వాహనాలను ట్రాక్ చేశాం. .. జీహెచ్ఎంసీ ఎన్నికలతో మూడు ఉపఎన్నికల సమయంలో ట్యాపింగ్ చేశాం. రాజకీయ సమాచారాన్ని ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు, శ్రవణ్ కుమార్‌తో పాటు మరో ప్రైవేట్ వ్యక్తి ద్వారా తెలుసుకున్నాం. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ సపోర్టర్ల ఫోన్లను ట్యాప్ చేశాం. మాదాపూర్ %యూ% నారాయణ సపోర్ట్‌తో ఆపరేషన్ చేశాం. అక్టోబర్‌లో ఎన్నికల సంఘం రాధాకిషన్ రావుతో పాటు పలువురిని బదిలీ చేసింది. ఎలాగైనా సరే మూడోసారి బీఆర్ఎస్ను అధికారంలోకి తెచ్చేందుకు ప్లాన్ చేశాం. .. సివిల్ తగాదాలను సెటిల్ చేశాం. కంపెనీలు, వీఐపీలు, వ్యాపారవేత్తల పలు వివాదాలను బీఆర్ఎస్ నేతల సూచనలతో పరిష్కరించాం. రెండు ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి డబ్బులను పెద్దఎత్తున తరలించా ఎన్నికల ముందు బీఆర్ఎస్ నేతల ఆదేశాల ప్రకారం టాస్కోఫోర్స్ వాహనాల్లో డబ్బులు తీసుకెళ్లాం. రియల్టర్ సంధ్యా శ్రీధర్‌రావును రూ.13కోట్ల ఎలక్ట్రోరల్ బాండ్స్ కొనేలా చేశాం. మాట వినక పోతే క్రిమినల్ కేసులతో చిత్రహింసలు పెట్టాం. .. కామారెడ్డి ఎన్నికల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశాం. బీజేపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్‌రెడ్డిపై ప్రత్యేక నిఘా పెట్టాం. హైకోర్టు జడ్జితో పాటు అడ్వకేట్ల ఫోన్లను ట్యాప్ చేశాం. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ వ్యవహారంలో నాటి మంత్రి కేటీఆర్‌పై విమర్శలుచేసిన ప్రతిఒక్కరి ఫోన్లను ట్యాప్ చేశాం అని భుజంగరావు తన వాంగ్మూలంలో వెల్లడించారు.

# ఏపీలో కూటమి ఏర్పడ్డాక ఈసీ వైఖరి మారింది: సజ్జల ఫైర్



తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఏపీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి స్పందించారు. ఏపీలో కూటమి ఏర్పడ్డాక ఈసీ వైఖరి మారిందని ఆరోపించారు. ఈసీకి కూడా చంద్రబాబు వైరస్ సోకినట్టుందని వ్యాఖ్యానించారు. చంద్రబాబు, అతడి మనుషులు చెప్పినట్టుగానే ఈసీ నడుచుకుంటోందని అన్నారు. అంపైర్ లా వ్యవహరించాల్సిన ఈసీ కక్ష సాధింపు ధోరణిలో వెళుతోందని విమర్శించారు. పోలింగ్ కేంద్రం నుంచి పిన్నెల్లి వీడియో ఎలా బయటికి వచ్చిందని సజ్జల ప్రశ్నించారు. మరి అదే సమయంలో టీడీపీ నేతలు ఈవీఎంలు ధ్వంసం చేసిన వీడియోలు ఎందుకు బయటికి రాలేదని నిలదీశారు. ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించేట్టయితే, రాష్ట్రంలో ఈవీఎం డ్యామేజి ఘటనలు ఎక్కడెక్కడ జరిగాయో అవన్నీ బయటపెట్టాలని అన్నారు. ఆయా ఘటనలకు ముందు, వెనుక, పోలింగ్ బూత్ పరిసరాల్లో కూడా ఏం జరిగిందో బయటికి రావాల్సిన అవసరం ఉందని సజ్జల స్పష్టం చేశారు. బాధితులమని చెప్పుకుంటున్న టీడీపీ ఎందుకు రీపోలింగ్ అడగడంలేదని ప్రశ్నించారు. అడ్డంగా రిగ్గింగ్ చేసుకున్నారు కాబట్టే టీడీపీ వాళ్లు రీపోలింగ్ అడగడంలేదని, దానివల్ల దెబ్బతిన్నారు కాబట్టి మా వాళ్లు అడుగుతున్నారు అని సజ్జల పేర్కొన్నారు. ఇప్పుడు సీఎస్ ను తొలగించాలంటూ టీడీపీ కుట్రలు చేస్తోందని సజ్జల మండిపడ్డారు.



# కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువతను కాపాడండి

### ::: సీఎస్‌కు చంద్రబాబు లేఖ

కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట ఎర

పెద్ద సంఖ్యలో కాంబోడియా వెళ్లిన తెలుగు యువకులు

వారితో బలవంతంగా సైబర్ నేరాలు చేయించిన ముఠాలు

రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్న చంద్రబాబు

కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాల పేరిట మోసపోయిన తెలుగు యువతతో కాంబోడియాలో బలవంతంగా సైబర్ నేరాలు చేయిస్తున్న వైనం ఇటీవల తీవ్ర కలకలం రేపింది. దీనిపై టీడీపీ అధినేత చంద్రబాబు మరోసారి స్పందించారు. ఈ అంశంపై ఏపీ సీఎస్ జవహర్ రెడ్డికి లేఖ రాశారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న మానవ అక్రమ రవాణా (హ్యూమన్ ట్రాఫికింగ్) అంశంపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన వందలాది యువకులు కాంబోడియాలో చిక్కుకుని ఇబ్బందులుపడుతున్నారని వివరించారు. కాంబోడియాలో చిక్కుకున్న తెలుగు యువకులను కాపాడి వారిని రాష్ట్రానికి తీసుకురావాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. ఉపాధి అవకాశాల పేరిట వారిని ఏజెంట్లు మోసం చేశారని, ఎన్ఐఏ విచారణలో ఈ కుంభకోణం బట్టబయలైందని తెలిపారు. కానీ, బాధితులను కాంబోడియా నుంచి రప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని చంద్రబాబు తన లేఖలో పేర్కొన్నారు.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చీప్ విప్ అడ్లూరి లక్ష్మణ్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 28: ధర్మపురి మండలం దొనూరు గ్రామం కు చెందిన రామడుగు చందు అనారోగ్యం తో హాస్పిటల్ లో మృతి చెందగా వారి కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి గూర్చి ధర్మపురి నియోజక వర్గ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తెలియజేయగా వెంటనే 5000 వేలరూపాయల ఆర్థిక సాయం అందచేయడం అభినందనీయమని ఇట్టి ఆర్థిక సాయం ను మృతి చెందిన చందు యొక్క తల్లిదండ్రులకు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముత్యం గంగారాం,ధర్మపురి నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి దాసరి పురుషోత్తం మాజీ సర్పంచ్లు నన్నేపు సురేందర్ రాజు మామిడి చంద్రయ్య గొట్టం రాజయ్య చిట్యాల లక్ష్మి బెత్తెపు సత్తయ్య,పల్లి లక్ష్మణ్ దాసరి అంజయ్య గొట్టం పోచయ్య అసదు నారాయణ దాసరి పెద్ద రమేష్ కొల్లూరి దాసు కస్తూరి లక్ష్మణ్ గొల్లేన పెద్దన్న దాసరి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు



## ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్లు లెక్కించాలి జిల్లా కలెక్టర్ యాష్మీన్ భాషా

జగిత్యాల ప్రతినిధి వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 28:లోకసభ ఎన్నికల లెక్కింపు సజావుగా ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు లెక్కించాలనీ జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కౌంటింగ్ సూపర్ వైజర్ కౌంటింగ్ అసిస్టెంట్ లకు శిక్షణ శిభిరం నిర్వహించారు ఈ సందర్భంగా కలెక్టర్ యాష్మీన్ భాషా మాట్లాడుతూ కౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది సమయానికి హాజరుకావాలన్నారు ఎలాంటి తప్పులకు తావివ్వకుండా సమయ స్ఫూర్తి తో విధులు నిర్వహించాలన్నారు ఓట్ల లెక్కింపు కు కేటాయించబడిన సిబ్బంది చివరి వరకు ఎలాంటి లెక్కింపు చేపట్టాలో చివరి ర్యాండమైజేశన్ తరువాత తెలుస్తుందని తెలిపారుకౌంటింగ్ కు కేటాయించబడిన సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కంట్రోల్ యూనిట్ వివి ప్యాట్ ల లెక్కింపులు కేటాయించవచ్చని తెలిపారు లెక్కింపు సమయంలో జాగ్రత్తగా ఎలాంటి తప్పులు లేకుండా విధులు నిర్వహించాలని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమాలను మాస్టర్ శిక్షకులు పడాల తిరుపతి వివరించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. రాంబాబు జగిత్యాల మెట్ పల్లిఆర్డీఓ లు పి.మధుసూదన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## ఇంటర్ ప్రశ్నపత్రాల వాల్యుయేషన్ తప్పులపై విచారణ జరిపించాలి తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి :మే28:ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారుల నిర్లక్ష్యంతో ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ చేసిన వారు అలసత్వం వహించి తప్పులుగా ప్రశ్నాపత్రాలు దిద్దడం వల్ల వేలాది మంది విద్యార్థులకు నష్టం వాటిల్లిందని దీనిపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమ్ మాలిక్ డిమాండ్ చేశారు. మంగళవారం జగిత్యాల కార్యాలయంలో అక్రమ్ విలేకరులతో మాట్లాడుతూమెరిట్ స్టూడెంట్ విద్యార్థికి మొదటి సంవత్సరంలో వచ్చిన మార్కులు రెండో సంవత్సరంలో వచ్చిన మార్కులు చూస్తే చాలా విచిత్రంగా ఉందని విద్యార్థులు తమకు ఏ సబ్జెక్ట్ లో ఎన్ని మార్కులు వస్తాయో ముందే పరీక్ష రాశాక ఊహించుకుంటారని ఫలితాలు అనంతరం మార్కులు చూసి షాక్ కి గురయ్యారని తెలిపారు రివాల్యుయేషన్ రీకౌంటింగ్ తో పేపర్లు తెప్పించుకుని చూస్తే పేపర్ వాల్యువేషన్ చేసిన వారి తప్పులు బయటపడ్డాయని అన్నారు ఇంటర్ ప్రశ్నాపత్రాల వాల్యువేశన్ ఇష్టానుసారంగా చేసి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకొవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు విద్యార్థులకు ఇంటర్మీడియట్ మార్కుల శాతం ఉన్నత చదువులో చాలా కీలకమని అలాంటి ఇంటర్మీడియట్ ప్రశ్నాపత్రాల వాల్యుయేషన్ లో తప్పులు దొర్లడం విద్యార్థుల భవిష్యత్తుకి నష్టం చేకూర్చుందని పేర్కొన్నారు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పేద విద్యార్థులు రీకౌంటింగ్ రివాల్యుయేషన్ ఫీజులు కట్టే పరిస్థితి లేదని వారు చాలావరకు దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ప్రశ్నించారు తప్పుడు వాల్యుయేషన్ వల్ల నష్టపోయిన విద్యార్థులందరికీ వెంటనే ఇంటర్ బోర్డు న్యాయం చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ బోర్డు ముట్టడిస్తామని అక్రమ్ మాలిక్ హెచ్చరించారు



## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

వార్త మిర్రర్, కల్వకుర్తి. వంగూరు సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శౌరీలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలను కల్వకుర్తి పరిధిలోని సిబిఎం కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. %షష్.ంషతీవఱం.ఖష.ఱఅ% వెబ్ సైట్ లో ఈ నెల 31 వ తేదీ వరకు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉందని ఆమె తెలిపారు. అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# గ్రామపంచాయతీ పెండింగ్ బిల్లు ఇప్పించి ఆదుకోవాలి

### జిట్ట నగేష్

చిట్యాల వార్తా మిర్రర్:ఎండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో ఇప్పించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల లో మంగళవారం నాడు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్( సీఐటీయూ )ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు ఏండ్ల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నా సకాలంలో వేతనాలు అందించకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్మికునికి మూడు , నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, సమ్మె కాలంలోని వేతనాలు కూడా ఇప్పటివరకు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు .గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సకాలంలో పరిష్కరించకపోతే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని నగేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి స్థానిక యం పి డి ఓ యస్ పి జయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలిమినేడు మాజీ యం పి టి సి మెంబర్ నెలికంటి నర్సింహా,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్



అధ్యక్షురాలు మహంకాల బాలమ్మ ,యూనియన్ నాయకులు వలిగొండ లింగయ్య, కాసర్ల యాదయ్య, ముదిగొండ లలిత ,మహంకాళ సత్తెమ్మ ,మేడి లక్ష్మమ్మ, జయమ్మ ,మీనమ్మ, మేడి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి గర్వించగల మహోన్నతవ్యక్తి ఎన్టీఆర్

చిట్యాల వార్తా మిర్రర్:తెలుగుజాతి గర్వించగల మహోన్నతవ్యక్తి దివంగత నందమూరి తారకరామారావు ( ఎన్టీఆర్) అని తెలుగుదేశం పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, సీనియర్ నాయకుడు సీమ లింగయ్యలు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అవసరాలను గుర్తించి సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అన్న మాటను త్రికరణ శుద్ధిగా నమ్మి తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారం చేపట్టి, వెనుకబడిన కులాలలో రాజకీయ స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశాడని తెలిపారు. సమ సమాజ స్థాపనకు పునాది వేసి వారికి రిజర్వేషన్లు కల్పించి, గెలిపించి, పదవులను కట్టబెట్టిన ప్రజా నాయకుడు అని పేర్కొన్నారు. ప్రజల వద్దకే పాలన కోసం రెవెన్యూ మండలాలు, మండల పరిషత్ లను ఏర్పాటు చేశారన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో సగం వాటా, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, రాజకీయాల్లో ఉన్నత స్థానాలను కల్పించాడని వివరించారు. పేదల అభ్యున్నతి, సంక్షేమమే పరమావధి అని చాటిన



అభ్యుదయవాది ఎన్టీఆర్ తెలుగు జాతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అభిమానులు బొడిగె విజయ్ కుమార్, బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నర్సింహా, బుస్సు మధుసూధన్, మండలోజు శ్రీనివాసచారి, రాచకొండ వెంకటేశం, మస్కు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# జమ్మిగడ్డలు ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కాప్రా,వార్త మిర్రర్,మే 27:స్వర్గీయ నందమూరి తారక రామారావు101వ జయంతి సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గం ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మీ గడ్డ ఎన్ టి ఆర్ కూడలి వద్ద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.రాజకీయాలు అంటె స్వార్థం కోసమో స్వలాభం కోసం కాదు పేదప్రజల అభ్యున్నతి కోసం అని అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు,తెలుగు భాషను అవహేళన చేశారని తెలుగు దేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలలో అధికారంలోకి తెచ్చి దేశ భాషలందు తెలుగు లెస్స అని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి నందమూరి తారకరామారావు అని అన్నారు.బడుగు బలహీనవర్గాలకు రాజకీయ ఓనమాలు నేర్పిన అపర చాణక్యుడు,స్వర్గీయ నందమూరి తారకరామారావు పుట్టిన రోజు సందర్భంగా ఉప్పల్ నియోజక వర్గంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జమ్మి గడ్డ ఎన్ టి ఆర్ విగ్రహం వద్ద తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నీరు కొండ సతీష్ బాబు ఆద్వర్యం లో జయంతి వేడుకలు నిర్వహించారు.ముఖ్య అతిథులుగాతెలంగాణా తెలుగుదేశం పార్టీ మాజి అధ్యక్షులు,పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కిన నర్సింహులు, అదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు గుళ్ళపల్లి అనంద్,మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు,ఉప్పల్ నియోజక వర్గ ఇంచార్జీ కందికంటి అశోక్ కుమార్ గౌడ్,మల్కాజిగిరి మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు గడ్డ మీది రాములు యాదవ్,పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి రాంచందర్ గౌడ్,రాష్ట్ర ఎస్ సి సెల్ సెక్రటరీ శ్రీరాములు డివిజన్ సీనియర్ నాయకులు ఉపేందర్,ఎస్ వి రావు, రామ్మోహన్, మూర్తి, వెంకటేష్, రమేష్,నవీన్,శ్రీనివాస్,వర్మ, పరంధామయ్య,జనార్ధన్,కృష్ణ,సత్యం యాదవ్,



నాగరాం మున్సిపల్ అధ్యక్షుడు జంగారెడ్డి ఉమాశంకర్ గౌడ్ రంగరావు,దమ్మాయి గూడ మున్సిపల్ అధ్యక్షుడు కృష్ణారావు ఉమాశంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మృతి చెందిన ఎఎస్ ఐ కుటుంబానికి పోలీసు భద్రత పథకం కింద 800000

### మృతి చెందిన ఎఎస్ ఐ కుటుంబానికి పోలీసు భద్రత పథకం కింద 800000 అందజేసిన ఎ ఎస్పి వినోద్ కుమార్

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 28:జిల్లా కోరుట్ల పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ గుండె పోటు తో మృతి చెందిన ఎఎస్ ఐ లోకిని రాజేందర్ కుటుంబానికి అదనపు ఎస్పీ శ్రీ వినోద్ కుమార్ ఈరోజు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ భద్రత పథకం కింద మంజూరు కాబడిన 800000రూపాయల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది రాజేందర్ కుటుంబానికి పోలీస్ శాఖ తరుపున పూర్తి సహకారం అందిస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పిస్తామన్నారు ఈ కార్యక్రమంలో బి సెక్షన్ సూపరిండెంట్ నయీం జూనియర్ అసిస్టెంట్ సత్తయ్య పాల్గొన్నారు

## పురుగుల త్రాగి ఆత్మహత్య



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 28 అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు త్రాగి బలవన్మరణం చెందిన సంఘటన కిష్టంపేట లో జరిగింది.రాయికల్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం రాయికల్ మండలం లోని కిష్టంపేట గ్రామానికి చెందిన కచ్చకాయల జనార్ధన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది సోమవారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు త్రాగగా చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అస్పత్రి లో చికిత్స పొందుతూ మంగళవారం రోజు ఉదయం మృతి చెందారు. మృతుని భార్య కచ్చకాయల లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనది అని రాయికల్ ఎస్ ఐ అజయ్ తెలిపారు.






## యాదిగిరిపల్లి చెరువు శిఖం భూములు ఆక్రమణలను పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని లిఆర్డీఓ శ్రీనివాస్ రావుకు ఎంసిపిఐయు నేత వస్కుల ఫిర్యాదు

మిర్యాలగూడ, మే 28:-( వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలంలోని యాద్గారుపల్లి, అవంతి పురం గ్రామపంచాయతీ పరిధిలోని చెరువులు కుంటలు ఆక్రమణకు గురవుతున్నాయని చర్యలు తీసుకోవాలని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, అఖిల భారత కిసాన్ సభ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మంగళవారం ఆర్డీఓ జి.శ్రీనివాస్ రావుకు సమర్పించిన ఫిర్యాదులో పేర్కొన్నారు. కోట్లాది రూపాయలు విలువ చేసే మిర్యాలగూడ పట్టణనికి ఆనుకుని చెరువు శిఖం సుమారు ఎకరన్నర భూమిని పర్శనబోయిన ఎల్లయ్య మరి కొంతమంది ఆక్రమిస్తున్నారని ఆరోపించారు. గత 10 రోజులుగా ఆక్రమణ పనులు కొనసాగుతున్నాయని ఆరోపించారు. చెరువు శిఖం సర్వే నంబర్ 118లోని 480లోని చెరువు శిఖం భూమి సుమారు 100 ఎకరాల మేర ఆక్రమణకు గురైందని, గతంలో ఓ అధికారి చలవ వల్ల 6 గుంటల భూమిని ఆక్రమణకు గురైందని తెలిపారు. మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామపంచాయతీ పరిధిలోని నల్లకుంట చెరువు కూడా ఆక్రమణకు గురైందని తెలిపారు. వెంటనే ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంసీపీఐయు జిల్లా సహాయ కార్యదర్శి కాశీ, నాయకులు భరత్, ఇమ్మన్యుల్ ఉన్నారు.




## రిలయబుల్ ట్రస్ట్ సహకారంతో ఆర్థిక సాయం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ మే 28:( వార్త మిర్రర్)నారాయణపూర్ మండల పరిధిలో లింగం వారి గూడెం గ్రామంలో సివియర్ డిసబిలిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా కె11 వార్షికోత్సవం సందర్భంగా వార్షికోత్సవంలో భాగంగా రిలయబుల్ ట్రస్టు సహకారంతో తీవ్ర వైకల్యం బాధపడుతున్న నారాయణపురం గ్రామానికి చెందిన సూరపల్లి మహేశ్వరి బాధితురాలు కుటుంబానికి 3000 రూపాయల విలువైన నిత్యవసర సరుకులు సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ చేతుల మీదుగా అందజేయడం జరిగింది గత 11 సంవత్సరాలుగా కండరాల క్షీణిత బాధితులకు వెన్నుముక బాధితులకు తీవ్ర వైకల్యం కలిగిన దివ్యంగులకు దాతల సహకారంతో నిత్యవసర సరుకులు వీల్ చైర్లు చేతి కర్రలు దుప్పట్లు కుట్టు మిషన్లు ఆర్థికమైన నగదు బాధిత కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుంది అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న మానవతామూర్తులకు సహృదయ దాతలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు మరియు భవిష్యత్తులో మా సొసైటీకి ఎప్పటిలాగే మీ సహాయ సహకారాలు ఉంటాయని కోరుకుంటున్నాము అని సొసైటీ అధ్యక్షుడు కత్తుల బాలకృష్ణ తెలిపారు



## విత్తన షాపుల్లో ఆకస్మికంగా తనిఖీ చేసిన స్క్వాడ్ బృందం

సంస్థాన్ నారాయణపురం: మే 28:( వార్త మిర్రర్ ) విత్తన ప్యాకెట్లపై లేబుల్ సరిగా లేని కంపెనీల విత్తనాల అమ్మకాలను నిలుపుదల చేసినట్లు ఆలేరు ఏడిఏ స్క్వాడ్ బృందం అధికారి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో పలు ఎరువులు, విత్తనాల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నిత్య అగ్రిటెక్, తిరుమల,ధాన్యలక్ష్మి కంపెనీలకు చెందిన వరి విత్తనాల బ్యాగులపై డేట్ అఫ్ టెస్టింగ్,డేట్ ఆఫ్ ప్యాకింగ్ వివరాలు సరిగా నమోదు చేయకపోవడంతో అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వెల్లడించారు. డీలర్లు విత్తనాలను తీసుకువచ్చేటప్పుడే లేబుల్స్ ను పూర్తిగా చూసి రైతులకు అమ్మకాలు చేయాలని సూచించారు. బిల్లులు లేకుండా విత్తన కొనుగోలు చేయవద్దని రైతులకు తెలిపారు. గుర్తింపు పొందిన విత్తన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ బృందంలో మోత్కూరు ఏవో, నారాయణపురం ఏవో నాగరాజు పాల్గొన్నారు

## సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఘనంగా మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీఆర్ జయంతి వేడుకలు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 28.... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్య మంత్రి ఎన్టీ రామారావు 101వ జయంతిని సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు జి. వి కృష్ణ ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈకార్య్ర కమానికి ముఖ్యఅతిధిగా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ విచ్చేసి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగానివాళులు అర్పించారు.అనంతం సీతాఫలమండి లోని కుట్టి వేలోడి ఆసుపత్రిలో పండ్లు పంచిపెట్టారుఈసందర్భంగా వల్లారపు శ్రీనివాస్ మాట్లాడుతు ఆయన సినీ రంగానికే కాక ఎంతో ముందూచూపుతో ప్రజాసేవ చేసారన్నారు .అప్పట్లోనే ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనదే అన్నారు .కేంద్రప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో విజయ్ సర్, విక్రమ్, పుప్పాల విజయ్ కుమార్, మధు, నాయుడు, చందర్ ముదిరాజ్, రాహుల్, శ్రీనివాస్, రమేష్, నాగరాజు, మనోజ్ కుమార్, మల్లేష్, కోటేశ్వర్ రావు. ఆర్టీసి, గోపీనాథ్ పాల్గొన్నారు.




## స్వర్గీయ మాజీ సిఎం ఎన్టీఆర్ కు నివాళులర్పించిన జడ్పి మాజి చైర్మన్ రవికుమార్

మిర్యాలగూడ, మే 28:-( వార్త మిర్రర్) విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, మాజీ సిఎం నందమూరి తారక రామారావు 101 వ జయంతి సందర్భంగా మంగళవారం విగ్రహానికి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సీడీ రవికుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తారక రామారావు నటనతో తెలుగు ప్రజల హృదయాలు గెలుచుకోవడమే కాదని, ఆయన పరిపాలనలో తెలుగువారి ఆత్మ గౌరవాన్ని పెంచిన మహెూన్నత నాయకుడన్నారు. ఎన్టిఆర్ ని ఆదర్శంగా తీసుకొనీ పనిచేయాలన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తిరాందాసు విష్ణు, మాజీ కౌన్సిలర్ పాతూరి ప్రసాద్, ఆర్టీసి నేత పి.రామావతారం పాల్గొన్నారు.

# పందిర్లపల్లి చెరువు శిఖం భూములను పరిశీలించిన ఆర్డీవో శ్రీనివాసరావు

## చెరువు శిఖం భూములపై వెంటనే సర్వే జరపాలని ఆదేశాలు






మిర్యాలగూడ, మే 28:- (వార్త మిర్రర్) నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం యాద్గార్పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పందిర్లపల్లి చెరువును ఆక్రమిస్తున్నారని ఎఐకెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య వాట్స్ యాప్ లో వైరల్ చేసి నేడు ఆర్డీఓ శ్రీనివాస్ రావు కు చేసిన ఫిర్యాదులో కొంతమంది చెరువును కబ్జా చేస్తున్నారు అని పేర్కొన్నారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఆర్డీఓ శ్రీనివాస్ రావు హుటాహుటిన సిబ్బందితో పందిర్లపల్లి చెరువు కు చేరుకుని అక్కడ జెసిబి చెరువు శిఖం సర్వే నంబర్ 118లోని భూమిని చదును చేస్తుండటంతో వెంటనే జెసిబిని జప్తు చేయాల్సిందిగా పోలీసులను ఆదేశించారు. వెంటనే ఒన్ టౌన్ పోలీసులు జప్తు చేశారు. అదేవిధంగా చెరువు శిఖం భూమిని ఆక్రమించేందుకు యత్నిస్తున్న వారిపై పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయాలని నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్ ను ఆదేశించారు. అదేవిధంగా చెరువు శిఖం భూమిని వెంటనే సర్వే జరిపించి హద్దులు నిర్ణయించాలని, నివేదిక ఇవ్వాలని సర్వే అండ్ లాండ్ రికార్డ్స్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్, మండల సర్వేయర్, డిఇఇలను ఆదేశించారు. పందిర్ల పల్లి చెరువు శిఖం సర్వే నంబర్లు 114, 118, 32లలో 580.18 ఎకరాల్లో ఉంది. మిర్యాలగూడ మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని రుద్రప్ప చెరువు శిఖం సుమారు 160 ఎకరాలు ఆక్రమణకు గురైందని సర్వేలో తేలిందని ఆర్డీఓ శ్రీనివాస్ రావు విలేఖరులకు తెలిపారు. 320 ఎకరాల్లో ఉన్న చెరువును యుద్ధ ప్రాతిపదికన 4 బృందాలతో సర్వే చేయించామని ఆయన అన్నారు. ఆక్రమణకు గురైన చెరువు శిఖం భూమి చుట్టూ హద్దులు పెట్టాలని నీటిపారుదల శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జనార్ధన్ ను ఆదేశించామని ఆయన తెలిపారు. చెరువులు అంతరించి పోతే భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదముందని ఆయన అన్నారు. ఆయన వెంట ఆర్ఐలు సత్యనారాయణ, టీ. రామకృష్ణలున్నారు.

# ఎన్టీఆర్ పార్టీని స్థాపిస్తే చంద్రబాబును పార్టీకి ప్రాణం పోశారు..... తలారి శ్రీనివాసరావు

## ఓయూలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా చీరెల పంపిణీ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 28... ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని పలువురు వక్తలు, టిడిపి అభిమానులు అభిమానులు కోరారు. మాజీ ముఖ్యమంత్రి సినీ నటుడు ఎన్టీఆర్ తెదేపాను స్థాపించి పేద బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాతినిధ్యమిస్తూ, ప్రాంతీయ పార్టీలకు ప్రాణం పోస్తే , సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడి ఆకలి తీర్చిన గొప్ప మానవతావాది ఎన్టీఆర్ అని సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ అండ్ స్కూల్ ఆఫ్ సిబిఎన్ అధ్యక్షులు , ఓయూ పరిశోధన విద్యార్థి తలారి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ , అండ్ స్కూల్ ఆఫ్ సీబీఎన్ ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాతి నందమూరి తారక రామారావు 101వ, జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఓయూలో పనిచేస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఓయూ ఎన్జిఓఎస్ అధ్యక్షుడు బియ్యాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ మహిళలకు కార్మికులకు లేదా బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ,అవకాశాలు, చైతన్యాన్ని ప్రసాదించిన గొప్ప సంఘసంస్కర్త ఎన్టీఆర్ అన్నారు. దేశంలో ఇటు పలు రాష్ట్రాల్లో అని ప్రవేశ పెట్టిన పథకాలు మార్గదర్శకంగా పూర్తిగా నిలచాయని ధీమా వ్యక్తం చేశారు. అలాంటి వ్యక్తికి కేంద్ర ప్రభుత్వం వెంటనే భారతరత్న ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. సీబీఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ స్కూల్ ఆఫ్ సీబీఎన్ అధ్యక్షులు విద్యార్థి తలారి శ్రీనివాసరావు మాట్లాడుతూ. ఎన్టీఆర్ స్థాపించిన పార్టీని దాని ఆశయాలని త్రికర్ణ శుద్ధితో అమలు చేస్తూ పార్టీకి ప్రాణం పోస్తూ పార్టీని ఇప్పటివరకు ముందుకు తీసుకెళుతున్న గొప్ప పరిపాల అధ్యక్షుడు మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అనంతరం ప్రస్తుత ఓయులో మహిళల కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంద వెంకటయ్య, సతీష్ గౌడ్ , గణేష్ యాదవ్ , విజయ్ కుమార్, గోపీ , రవి , రాము , నరేష్ , శంకరయ్య , మహేందర్ , నాగరాజు , మహేష్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## భారీ అగ్ని ప్రమాదం దగ్ధమైన ఈత వనం

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి: మే 28:జగిత్యాల జిల్లా బుగ్గారం మండలంలోనీ సిరికొండ, మద్దునూరు గ్రామాల శివారులో మంగళ వారం భారీ అగ్ని ప్రమాదం జరిగి ఈత వనం దగ్ధం అయ్యిందిఈ రెండు గ్రామాలకు చెందిన గీత కార్మికులకు ఉపాధి అందించే ఈతవనంలో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తుల వల్ల భారీ అగ్నిప్రమాదం సంభవించిందని ప్రజలు ఆరోపిస్తున్నారు దాదాపు 300 పైచిలుకు ఈతవనం కాలిపోయి గీత కార్మికులకు భారీ నష్టాన్ని కలిగించిందని గీత కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారుఈ సంఘటన జరగడం వల్ల మద్దునూరు సిరికొండ గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది గీతా కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయి. వేసవి కాలం కావడంతో గుర్తుతెలియని వ్యక్తులు పొలాలలో చెత్త చెదారం కాల్చడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది ఈ అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే సంఘటన స్థలాన్ని పరిశీలించిన బుగ్గారం మండలం గౌడ సంఘం అధ్యక్షుడు మూల శ్రీనివాస్ గౌడ్ బాధిత కార్మికులను పరామర్శించారు. అదేవిధంగా బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారికి తగిన ఉపాధి కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి దోషులపై చర్యలు తీసుకోవాలని మూల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు



## పేదల పెన్నిధి నందమూరి తారక రామారావు ..... గండికోట విజయకుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 28..... తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 101వ జయంతిని తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ అధ్వర్యంలో తార్నాక చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఎన్టీఆర్ ను స్మరించుకుంటు చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి, పండ్లును పంచారు. ఈ సందర్భంగా గండికోట మాట్లాడుతూ నందమూరి తారక రామారావు సినిమాల్లోనే కాకుండా రాజకీయాల్లోనూ సంచలనం సృష్టించారని పార్టీ పెట్టిన 9 నెలల్లోనే అధికారాన్ని కైవసం చేసుకొని రూ.2కే కేజీ బియ్యం, పక్కా ఇళ్లు, సగం ధరకే చేనేత వస్త్రాలు, వితంతువులు, కూలీలకు పెన్షన్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, మండలాల ఏర్పాటు, ప్రజల వద్దకే పాలన లాంటి సంస్కరణలు తెచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి జి ఎం.రమేష్, శ్యామ్ కుమార్ , వెంకటస్వామి , గౌస్ , సురేష్ , శేఖర్ , పవన్ తదితరులు పాల్గొన్నారు




## ఎన్టీఆర్ కి భారతరత్న బిరుదు వెంటనే ప్రకటించాలి

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మే 28.నటరత్న పద్మశ్రీ మాజీ ముఖ్యమంత్రి టిడిపి ఆవిర్భావ దినోత్సవ నేత నందమూరి తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కోరుట్ల పార్టీ కార్యాలయములో నియోజక వర్గ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ ఫోటోకి పూలదండ వేసి, కేకు కట్ చేసి అనంతర%శీ% ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణి చేసారు. మానక ప్రవీణ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అధికారం లోకి వచ్చిన తొమ్మిది నెలలలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి చరిత్ర సృష్టి%శీ%చారని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు రూపాయలకే కిలో బియ్యం పథక%శీ%, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, గృహ నిర్మాణ పథకాలు, మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు, తెలుగు ప్రజలలో రాజకీయ చైతన్యం, బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టి చరిత్ర సృష్టించిన ఘనత ఎన్టీఆర్ అని అన్నారునేషనల్ ఫ్రంట్ చైర్మన్ గా దేశ రాజకీయాలలో చక్రం తిప్పి, ఈరోజు తెలుగు ప్రజలకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు తెచ్చిన ఘనత ఎన్టీఆర్ అని మానుక ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమ%శీ%లో టిడిపి నాయకులు గజ్జల్లి రాజ గణేష్, ఎనుగందుల శ్రీనివాస్, పాతర్ల విజయ్ కుమార్, బద్దం మోహన్, బాలే మారుతి, అంజయ్యా, నజీర్, చిలువేరి మహేశ్వరి, విజయ, సబ్బాసుల శాంత, రాణి, లక్ష్మీ, దివ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.




## కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి మంచిర్యాల, కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాల కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని లక్ష్మి టాకీస్ చౌరస్తాలో గల ఎన్టీఆర్ విగ్రహానికి గజమాలతో ఘనంగా నివాళు లు అర్పించారు. అనంతరం పట్టణంలోని ఐబీ చౌరస్తాలో సుమారు 2000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా గోదావరి రోడ్ లోని మాతా శిశు ఆసుపత్రిలో సైతం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొల్లి విశ్వవర్ధన్ రావు, అధ్యక్షులు వడ్డే వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగవరపు వెంకటేశ్వరరావు, కోశాధికారి వెనిగళ్ళ శ్రీనివాసరావు, సభ్యులు మేడసాని కేశవులు, గద్దె శ్రీనివాసరావు, యార్లగడ్డ బాలాజీ, గంగవరపు శ్రీహరి, శ్రీనివాసరావు, గొడవర్తి సత్యనారాయణ, బావినేని కోటేశ్వరరావు, మాధవరావు, కొడాలి అనిల్ కుమార్, కామిని యోగేశ్వరరావు, సూర్య కుమార్, పెద్ది రామకృష్ణ, రవీంద్రబాబు, నాగమల్లేశ్వరరావు, వేమసాని హనుమంతరావు, పచ్చ వెంకటేశ్వరరావు, యార్లగడ్డ శేఖర్, మ్యాక్స్ క్యూ రామకృష్ణ, సబ్బినేని సుబ్బారావు, గంగవరపు హరి నారాయణ, గొడవర్తి సుధీర్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బాధ్యులను శిక్షించాలి

## కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్.



కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, మే 28.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడి గత అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారణం అయిన వారిని గుర్తించి వెంటనే కఠినంగా శిక్షించాలని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు ఇలాంటి సిగ్గుమాలిన వ్యవహారానికి పాల్పడడం దురదృష్టకరమన్నారు ఇందులో భాగంగా మంగళవారం కోరుట్ల పట్టణ జువ్వాడి కృష్ణారావు నివాసం జువ్వాడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా కోరుట్ల నియోజకవర్గ ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి 2023 నవంబర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతల కదలికలను ముందుగానే గుర్తిస్తూ వారి యొక్క అనుచరులను అడుగడుగున భయభ్రాంతులకు గురి చేసిన కోరుట్ల మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు డబ్బులు ముట్ట చెప్పుతూ బాండ్ పేపర్లు రాయించుకుంటూ ప్రజలను కౌన్సిలర్లను నాయకుల బలవంతంగా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోన్లను ట్యాపింగ్ చేస్తూ వాట్సాప్ ట్విట్టర్ ఇన్స్టాగ్రామ్ ఫేస్బుక్ లాంటి ఫేక్ ఐడి లను సృష్టించి జువ్వాడి నర్సింగారావు నైతికతను దెబ్బతీసే విధంగా వాళ్లు ఆనాడు వివరించడం జరిగిందని కోరుట్ల నియోజకవర్గంలో ఆనాడు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ ఎన్నికల్లో ఎవరిని కలుస్తున్నారో పక్కా సమాచారంతో వాళ్లను ముందస్తుగా వారి ఫోన్ లను ట్యాపింగ్ చేసి కాంగ్రెస్ పార్టీ ఓటమికి కారణమయ్యారు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఫోన్ ట్యాపింగ్ చేయడం వల్లే కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం జరిగిందని దీనికి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు మాజీ మంత్రులు హరీష్ రావు కేటీఆర్ కోరుట్ల ప్రస్తుత ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కుమార్ రాజీనామా చేయాలన్నారు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కీలక పాత్రధారులు సూత్రధారులు ఎవరైతే ఉన్నారో వాళ్ళందర్నీ ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి వారిని కఠినంగా శిక్షపడే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుకుంటున్నామన్నారు అనంతరం వారు ఆర్డిఓ ను కలిసి ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పాల్గొన్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు ఈకార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నయీమ్ మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణుగోపాల్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఎండిఅన్వర్ లోకిని వెంకీ కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘ లింగం పట్టణ ప్రధాన కార్యదర్శి నజ్జు మ్యాకల నర్సయ్య ఎంబేరి సత్యనారాయణ చిటిమెల్లి రంజిత్ గుప్త మైనారిటీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు వసీం మాజీ కౌన్సిలర్ ఖయ్యూమ్ పసుల కృష్ణ ప్రసాద్ తుపాకుల బాజన్న మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎం డి రజి ఏఆర్ అక్బర్ సోగ్రాభి చిట్యాల లక్ష్మీనారాయణ బలిజ శివ వోలపు రాజేష్ గ డే ల అశోక్ దండిక కిషోర్ చిట్యాల సందీప్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేడు దేశంలో పాసింజం నికి అర్థం వ్యక్తి ఆలోచనలో మత విషవిజాలు నాటడం

## వీక్షణం ఎడిటర్ వేణుగోపాల్




మిర్యాలగూడ మే 28:-( వార్త మిర్రర్) రాజ్యాంగాన్ని కాదని ఫాసిజం అనుసరించిన వారు అంతరించి పోయారని వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్ అన్నారు. సోమవారం రాత్రి స్థానిక యుటీఎఫ్ టీచర్స్ భవన్ లో డిటీఎఫ్, శేషు మిత్ర మండలి, ముస్లిం విద్యావంతుల వేదిక, తెలంగాణ విద్యావంతుల వేదిక, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సాంస్కృతిక సృజనకారుడు శేషు సంస్మరణ సభలో పెరుగుతున్న ఫాసిజం అనే అంశంపై జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో మత ఇద్వేషాలతో దేశంలోని ప్రజలు అందరూ హిందువులే అని వారి మెదడులలో వ విషబీజాలు నాటుతున్న సొంక్షోభిత కాలమన్నారు. ప్రపంచ చరిత్రలో ఫాసిజం అమలు చేసిన నాయకులు చరిత్ర గర్భంలో కలిసిపోయారని కానీ నేడు దేశంలోని పాలకులు ఫాసిస్టు భావాలున్న వారు పరిపాలన చేస్తూ బలహీన, అల్ప సంఖ్యాక వర్గాలపై రాజ్యాంగ విరుద్ధ, అప్రజాస్వామిక, నియంతృత్వ విధానాలు అవలంబిస్తున్నారని, అందుకు ప్రజలు చైతన్య వంతులై నేడు జరుగుతున్న ఫాసిజాన్ని ఎదుర్కోవాలని కోరారు. స్వేచ్ఛ, లౌకిక వాదన్ని, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు.ముస్లిం విద్యావంతుల వేదిక కన్వీనర్ మౌజాం హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సదస్సులో మాజి జిల్లా పరిషత్ చైర్మన్ సీడీ రవికుమార్, సామాజిక కార్యకర్తలు బీసం రామయ్య, చెన్నూరు రంగారావులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు 200 రోజుల పని దినాలు, రూ.600లు దినసరి కూలీ ఇవ్వాలి

## ఎంపీడీఓ శర్మకు వినతి



మిర్యాలగూడ, మే 28:-( వార్త మిర్రర్) మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూలీలకు 200 పని దినాలు కల్పించాలని, రూ.600లు ప్రతి దినం వేతనం ఇవ్వాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగావ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేంద్ర బడ్జెట్లో క్రమేపీ నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకుపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట సౌకర్యాలు కల్పించడం లేదని నీడ నీరు మెడికల్ కిట్టు లాంటి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని అమలు కోసం1894 జీఓ ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలకు అప్పగించడం జరిగిన ఎక్కడ కూడా సరిగ్గా అమలు కావడం లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. అవసరం ఉందని చట్టం వచ్చిన నాటి నుండి చట్టాల అమలు కోసం తీవ్రమైన కృషి చేస్తూ అటు ప్రభుత్వానికి ఇటు వ్యవసాయ కార్మికులకు సేవలు అందిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని, చెప్పిన నేటికీ ఐదు నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఉపాధి కార్మికుల సమస్యలపై జూన్ 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు బాల సైదులు. సుకన్య, హనుమంతు, అలివేలు, ఇంద్రపల్లి మారయ్య, పూలమ్మ పాల్గొన్నారు




# అక్రమంగా రవాణా చేస్తున్న నకిలీ పత్తి విత్తనాలు పట్టివేత

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి అక్రమంగా రవాణా చేస్తున్న నకిలీ పత్తి విత్తనాలు పట్టుకోవడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపీఎస్, ఐజి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్ణాటక నుండి మహారాష్ట్ర మీదుగా అక్రమంగా రవాణా చేస్తున్న నిషేధిత (బిటి- 3) నకిలీ పత్తి విత్తనాలను టాస్క్ ఫోర్స్ పోలీసులు మంచిర్యాల జిల్లా లోని చెన్నూర్ పట్టణం బతుకమ్మ వాగు వద్ద పట్టుకోవడం జరిగిందన్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఐచర్ వ్యాన్ లో తరలిస్తున్న సుమారు 16, 50, 000 రూపాయల విలువైన 5. 5 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను, నిందితులు సొల్లు పెద్దయ్య అలియాస్ సురేష్, సొల్లు హరి కుమార్ లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు.

# సైఫాబాద్ సైన్స్ కళాశాలలో ఎన్ సీసీ వార్షిక శిక్షణ శిబిరాన్ని. .ప్రారంభించిన ప్రిన్సిపాల్ సెక్రటరీ దానకిషోర్ ఐఏఎస్






సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 28..... యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సైఫాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలో 28 నుంచి జూన్ 6 వరకు పది రోజుల పాటు ఎన్ సీసీ వార్షిక శిక్షణా శిబిరం-వి ఏటిసిటి ఎస్ సి – 3వ తెలంగాణ బెటాలియన్ ఎన్సీసి కమాండింగ్ ఆఫీసరు లెఫ్టినెంట్ కల్నల్ శరత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం విసి, ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు ..ముందుగా ఎన్ సీ సీ క్యాడేట్లు అందించిన గౌరవ వందనం స్వీకరించారు. గౌరవ అతిథిగా ఓయు రిజిస్ట్రార్ ప్రొ. పి. లక్ష్మీనారాయణ, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ లక్ష్మణ్ నాయక్ హాజరయ్యారు.. ముఖ్య అతిథి ఎం.దాన కిషోర్ మాట్లాడుతూ హెచ్ఎండీఏ ఆవరణలో ఎన్సీసీ క్యాంపులు నిర్వహిస్తే వాటికి మౌళిక వసతులు కల్పించడంలో, అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.ఎన్సీసి యూనిఫాం ధరించిన విద్యార్థులు భాధ్యత కల్గిన భావిభారత పౌరులుగా ఎదగాలన్నారు..కళాశాల అభివృద్ధి కి సంబంధించి కాలేజ్ బాయ్స్ హాస్టల్లో ఓపెన్ జిమ్, పీజీ బ్లాక్ వద్ద గ్రీనరీని కేటాయిస్తామని హామీ ఇచ్చారు. లేడీస్ హాస్టల్, కాలేజీ క్యాంపస్ డ్రైనేజీ బ్లాకేజీ సమస్యలపై నిధులు మంజూరు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కళాశాలలోని ప్రయోగశాలలకు నిధులు మంజూరు చేసే దిశగా సహకరిస్తానన్నారు. 3(టీ) బెటాలియన్ నిర్వహించే ఈ క్యాంపులో పాల్గొన్న క్యాంపస్ అండ్ అనుబంధ కళాశాలల నుండి పాల్గొన్న క్యాడెట్లను అభినందించారు. రిజిస్టర్ ప్రొఫెసర్ పి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ క్యాడెట్లను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్. జె. లక్ష్మణ్ నాయక్ ను ప్రశంసించారు. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, సైఫాబాద్, ఉస్మానియా యూనివర్సిటీలో ఎన్సిసి వార్షిక శిక్షణా శిబిరాన్ని నిర్వహించడానికి క్యాడెట్లకు ఇటువంటి అవకాశం కల్పించినందుకు, వసతి కల్పించినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి లెఫ్టినెంట్ కల్నల్ శరత్ కృతజ్ఞతలు తెలిపారు. క్యాంపు సంబందించిన ఏర్పాట్లు చేసిన ఎన్సిసి అధికారి డాక్టర్ పల్లటి నరేష్ ను అతిథులు,ప్రిన్సిపాల్ అభినందించారు.



# విత్తనాలు భౌతిక, జన్యు స్వచ్ఛతలను గుర్తించాలి

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి రైతులు విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు విత్తనాల్లో భౌతిక స్వచ్ఛత, జన్యు స్వచ్ఛతలను గుర్తించాలని మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి ముత్యం తిరుపతి సూచించారు. మంగళవారం మండలంలోని ఆదిల్ పేట, పొన్నారం గ్రామాల రైతులకు విత్తనాల్లో భౌతిక, జన్యు స్వచ్ఛతలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భౌతిక స్వచ్ఛతను కంటిచూపు, స్పర్శతో తెలుసుకోవచ్చునని, జన్యు స్వచ్ఛతను పంట విత్తిన తర్వాత ఎదుగుదల్లా, పూత, కాత తదితర అంశాలను గమనించుట, లేదా ప్రయోగశాలలో పరీక్షల ద్వారా తెలుసుకోవచ్చునని వివరించారు. అదేవిధంగా భౌతిక, జన్యు స్వచ్ఛతలో జరిగిన లోపాలతో జరుగు నష్టానికి పరిహారం కేవలం అధికృత లైసెన్స్ ఉన్న డీలర్ల వద్ద విత్తన రశీదు ద్వారా కొనుగోలు చేసిన విత్తనాలకు మాత్రమే వర్తిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నారం పంచాయతీ హరీష్, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, ఆదిల్ పేట, పొన్నారం గ్రామాల పాల్గొన్నారు.





# ప్రెస్ క్లబ్ అధ్యక్షునికి ఘన సన్మానం

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి ఇటివల పట్టణ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంజీవ్ ను సోమవారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం, ఆది జాంబవ సంఘాల ఆధ్వర్యంలో వేరువేరుగా సన్మానించారు. ఈ సందర్భంగా సంజీవ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంజీవ్ నేతృత్వంలో ప్రెస్ క్లబ్ మరింత అభివృద్ధి చెందాలని, మిగతా ప్రెస్ క్లబ్ లకు ఆదర్శంగా ప్రెస్ క్లబ్ పనిచేసే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, గౌరవ అధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, ఉపాధ్యక్షులు దామరపల్లి ప్రభాకర్, జాడ క్రాంతి కుమార్, కోశాధికారి వైద్య సాగర్, మీడియా ఇన్చార్జ్ ఎండి హుస్సేన్, కార్యదర్శులు మహారాజ సంపత్, సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు శంకర్, సారంగపాణి, కోల రాజన్న, ఆది జాంబవ సంఘం గౌరవ అధ్యక్షుడు కంబాల రాజనర్సు, అధ్యక్షుడు వాసాల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బిదునూరు శంకర్, కార్యదర్శి ఆవునూరి పోశం, ఉపాధ్యక్షుడు కలవల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులు దాసరి రాజనర్సు, దాసరి ఎల్లారం, నాయిని శంకర్, కోశాధికారి ఇడుగురాళ్ల వెంకన్న, నాయకులు ఆసం కొమురయ్య, వేల్పుల దుర్గప్రసాద్, వేల్పుల రవి, ఈర్ల సర్జన్, బచ్చలి భీమయ్య, రాజన్న, జె పోశం, పాత్రికేయులు సకినాల శంకర్, పల్లె సమ్మయ్య పాల్గొన్నారు.



# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి జిల్లాలోని బెల్లంపల్లి పట్టణం లో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం టిడిపి పట్టణ అధ్యక్షుడు, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఠాకూర్ మణిరాం సింగ్ మాట్లాడుతూ, టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారక రామారావు(ఎన్టీఆర్) తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోనే అధికారంలోకి తీసుకువచ్చి రికార్డు సృష్టించారని గుర్తు చేశారు. ఎంతో మంది బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించారని, ప్రజల సంక్షేమం కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసి, చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని తెలిపారు. ఆయన పార్టీ ఆవిర్భావ సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేర్చారని తెలిపారు. పేద ప్రజల సంక్షేమం కొరకు రెండు రూపాయలకే కిలో బియ్యం, మద్యపానం నిషేధం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మండల వ్యవస్థ పునరుద్ధరణ, మహిళలకు ఆస్తి హక్కు తదితర అనేక కార్యక్రమాలు ఎన్టీఆర్ అమలు చేశారని, సింగరేణిలో సైతం పరుగు పందెంతో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన మహానేత ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడు బొల్లు మల్లయ్య, నాయకులు చింతల రమేష్, కల్లుగీత కార్మిక సంఘం నాయకుడు రామగుని గంగాధర్ గౌడ్, నాయకులు ఎండి సుభాన్, ఎన్ పాండే, ఏ కుమార్, పొంతం యాదగిరి, మేకల నర్సింగ్, ఓ జీవరత్నం, పెండ్యాల శ్రీనివాస్, అలువాల కుమార్, ఎండి హసన్, ఎం రాజయ్య, ఏ శంకర్, కాసర్ల వెంకటేష్ పాల్గొన్నారు.



# రక్తదానం ప్రాణదానం

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి రక్తదానం చెయ్యడమంటే ప్రాణదానం చేయ్యాడంతో సమానమని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియా జిఎం సంజీవరెడ్డి తెలిపారు. మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 8 డిస్పెన్సరీలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ సామాజిక సేవలో ముందుంటుందని తెలిపారు. రక్తదాన శిబిరంలో సేకరించిన రక్తాన్ని తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులకు,మంచిర్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నిరుపేదలకు, గర్భిణీ స్త్రీలకు,కిడ్నీ,డయాలసిస్ రోగులకు అత్యవసర ఆపరేషన్లకు మంచిర్యాల రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచితంగా అందజేస్తారన్నారు. ఈ రక్తదాన శిబిరంలో శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనులు విభాగాలు చెందిన 59 మంది కార్మికులు రక్తదానం చేయగా వారిని శిరాంపుర జిఎం సంజీవరెడ్డి ప్రశాంత్ అభినందించి ప్రశంస ప్రభుత్వం అందజేశారు.ఈ కార్యక్రమంలో డివైసిఎంఓ డాక్టర్ రమేష్ బాబు, హెల్త్ అధికారి డాక్టర్ లోక్ నాథ్ రెడ్డి, ఏఐటియుసి నాయకుడు కొమురయ్య, రెడ్ క్రాస్ సొసైటీ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, సిబ్బంది విజయ్, సాయి లక్ష్మి పాల్గొన్నారు.



## ఎస్సీ ఎస్టీ కేసుల్లో విచారణ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 28రాయికల్ పోలీస్ లు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 20 న కాయితి గంగాధర్ అను వ్యక్తి రాయికల్ శివారు లోని భూమిని కౌలు కి తీసుకొని దారిలో మట్టి పోస్తుండగా, అడ్డువచ్చి కులం పేరుతో వసంత్ రెడ్డి మరియు అతని కుటుంబ సభ్యులు కులం పేరుతో తిట్టగా కేసు నమోదు అయినది2023 సంవత్సరం లో రామాజిపేట గ్రామానికి చెందిన పాలెపు బాల రాజు అను వ్యక్తి ఊరి సమస్యల మీద మాట్లాడుతుండగా మోహన్, మల్లా రెడ్డి, రాము మరియు విజయ్ అను వ్యక్తులు కులం పేరుతో దోషించి బెదిరించినారని కోర్టు ద్వారా దరఖాస్తు పంపగా కేసు నమోదు అయినది.పైన రెండు కేసులలో జగిత్యాల డీఎస్పీ విచారణ చేసారని రాయికల్ ఎస్ఐ అజయ్ తెలిపారు.



## జీవన్ రెడ్డిని విమర్శించే నైతిక హక్కు ఎమ్మెల్యే సంజయ్ కు లేదు

మెట్ పల్లి వార్త మిర్రర్ మే 28:మెట్ పల్లి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్ తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ నిన్న కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ, నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి పై చేసిన వాక్యాలను ఖండిస్తున్నామన్నారు. జీవన్ రెడ్డి చిన్న స్థాయి నుండి రాష్ట్ర మంత్రి వరకు ఎదిగిన వ్యక్తి, ఇప్పటివరకు కూడా ఆయన మీద ఎటువంటి అవినీతి ఆరోపణ లేదు అంతటి మహోన్నత వ్యక్తిని విమర్శించే నైతిక హక్కు కల్వకుంట్ల సంజయ్ కు లేదని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాంపరింగ్ చేసి కోరుట్ల నియోజకవర్గం అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు ఓటమికి కారకులైన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్,కేటీఆర్,హరీష్ రావు,స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతున్నామన్నరు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ కన్వీనర్ (మైనారిటీ డిపార్ట్మెంట్)అబ్దుల్ హఫీజ్, మెట్ పల్లి మండలం వైస్ ప్రెసిడెంట్ ఇల్లేందుల రాజు, కౌన్సిలర్ యమ రాజయ్య, మునిసిపల్ ఎక్స్ చైర్మన్ ఎర్రోళ్ల హనుమాన్లు, కార్యదర్శి కంబ సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## విశ్వకర్మ లెజెండరీ అవార్డు గ్రహిత నారోజు శంకరాచారిని ఘనంగా సన్మానించిన గుగ్గిళ్ల గ్రామ ప్రజలు

వార్తమిర్రర్,సిద్దిపేట జిల్లా ప్రతినిధి మే 28సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని గుగ్గిళ్ళ గ్రామంలో గ్రామ ప్రజల ఆధ్వర్యంలో విశ్వకర్మ లెజెండరీ అవార్డ్-2024 ను స్వీకరించిన నారోజు శంకరాచారిని గ్రామ పంచాయతి ఆవరణలో గ్రామ ప్రజలందరు కలిసి ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం గ్రామప్రజలు మాట్లాడుతూ మా గుగ్గిళ్ల గ్రామ నివాసి ఐన ఉపాధ్యాయుడికి శంకర చారి కి (విశ్వకర్మ లెజెండరీ) ఈ అవార్డు దక్కడం వళ్ళ గ్రామ ప్రజలందరికి సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగభూషణం, కొంకటి ఆగయ్య, కొంకటి సారయ్య, చీకోటి సత్యనారాయణ,కొంకటి సురేష్, నంగునూరు రాజయ్య,గుగ్గిళ్ల రాజేష్, రేవోజు లింగస్వామి, తుమ్మ మల్లేష్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని పాలచెట్టు పంచముఖి ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యుల ఆధ్వర్యంలో 108 హనుమాన్ చాలీసా పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హనుమాన్ చాలీసా పారాయణ ప్రవచకులు శ్రీనివాసులు హాజరు కాగా, ఆయన తన వెంట శ్రీరామపాదుకలు తీసుకువచ్చారు. వాటికి ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం 108 హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి హనుమాన్ మాల దారులు, భక్తులు వారి కుటుంబ సభ్యులు సుమారు 300 మంది హాజరయ్యారు. దీంతో ఆలయ ప్రాంగణం అంతా పండగ వాతావరణం నెలకొని, జై శ్రీరామ్, జై వీర హనుమాన్ నామస్మరణతో మారు మ్రోగింది. అనంతరం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కృష్ణ చైతన్య ఆచార్యులు మాట్లాడుతూ, హనుమాన్ చాలీసా ను వింటే సమస్త పీడలు, భయాలు తొలగి, అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు విజయవంతం చేయండి

### ఏరియా జిఎం ఏ మనోహర్

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఆధ్వర్యంలో జూన్ 2న ఏరియాలో నిర్వహించు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు ప్రతి ఒక్కరు హాజరై, విజయవంతం చేయాలని ఏరియా జిఎం ఏ మనోహర్ కోరారు. మంగళవారం ఏరియా జిఎం కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకల ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించే విధంగా ఉండాలని సూచించారు. జూన్ 2న ఉదయం రామకృష్ణాపూర్ లోని ఠాగూర్ స్టేడియంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సూపర్ బజార్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అక్కడి నుండి ర్యాలీగా బయలుదేరి, రామాలయంలోని అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, అనంతరం ఏరియా జిఎం కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని వివరించారు. అదేవిధంగా సాయంత్రం తెలంగాణ రుచులు, తినుబండారాల స్టాల్స్ సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు సన్మానం తదితర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఉద్యోగులు, వారి



కుటుంబ సభ్యులు, పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఈ అండ్ ఎం ఏజిఎం నాగరాజు, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి ఆధ్వర్యంలో జిఎం దృష్టికి పలు సమస్యలు సానుకూల స్పందించిన ఏరియా జిఎం

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి ఏరియాలోని పలు సమస్యలపై సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటియుసి)ఆధ్వర్యంలో సోమవారం ఏరియా జిఎం ఏ మనోహర్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన సానుకూలంగా స్పందించారని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్ లు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, సమావేశ వివరాలను తెలియజేశారు. ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలోని వాకింగ్ ట్రాక్ పూర్తిగా దెబ్బతినడంతో వాకింగ్ చేసే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలుపగా, తక్షణమే వాకింగ్ ట్రాక్ ను బాగు చేస్తామని జిఎం హామీ ఇచ్చినట్టు తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని సిఈఆర్ క్లబ్ లో సిమ్మింగ్ పూల్ లో వాటర్ ఫిల్టరైజేషన్ లేకపోవడంతో స్విమ్మింగ్ చేసే వారికి దురదలు వస్తున్నాయని జిఎం దృష్టి తీసుకు వెళ్ళగా, ఫిల్టరైజేషన్ చేసి, మంచి సౌకర్యం కల్పిస్తామని తెలిపారన్నారు. ఏరియాలోని భూగర్భ గనులలో బొగ్గు ఉత్పత్తి చేసే ఎస్డిఎల్ యంత్రాలు పాతవి కావడంతో ఉత్పత్తికి విఘాతం కలుగుతుందని, కొత్త ఎస్డిఎల్ యంత్రాలు తీసుకురావాలని కోరగా, దానికి సైతం జిఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఏరియాలోని కాసీపేట 2 గనిలో మ్యాన్ రైడింగ్ లేకపోవడంలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా మ్యాన్ రైడింగ్ ను ఏర్పాటు చేయాలని తెలుపగా, త్వరలోనే కార్మికులకు మ్యాన్ రైడింగ్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. సమస్యలపై



సానుకూలంగా స్పందించిన జిఎం కు ఏఐటీయూసీ నాయకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుపతి గౌడ్, దినేష్ పాల్గొన్నారు.



## రాయికల్ లో ఎన్టీఆర్101వ జయంతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 28ఎన్టీఆర్101వ జయంతి ఉత్సవాలను రాయికల్ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ కమిటీ అర్గనైజింగ్ సెక్రెటరీ సోమ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ 1982లో తెలుగుదేశం స్థాపించి ఆంధ్రప్రదేశ్ నలుమూలల చైతన్య రథంపై తిరిగి అలుపెరుగని పోరాటం చేసి రికార్డు స్థాయిలో 9 నెలల కాలంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయిన వెంటనే పేద ప్రజలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పతకాన్ని బారతదేశం లోనే తొలిసారి ఆంధ్రప్రదేశ్ లో ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రజల వద్దకు పరిపాలన చేరువవ్వాలని మండలాలను ఎర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మోర గణేష్, అనుపురం చిన్న లింబాద్రిగౌడ్, సురకంటి చిన్న రాజారెడ్డి, అబ్దుల్ సుకూరు, అబ్దుల్ హాపీజు, సుదర్శన్ పాల్గొన్నారు.



## జూన్ లోనే లాభాల వాటా చెల్లించాలి

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి కార్మికులకు లాభాల వాటా జూన్ మాసంలోనే చెల్లించాలని సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ (హెచ్ఎంఎస్) ఏరియా ఉపాధ్యక్షుడు జె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మంగళవారం యూనియన్ కార్యాలయం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసం, ఓట్ల కోసం ప్రతి సంవత్సరం లాభాల వాటాను సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో చెల్లించే వారిని విమర్శించారు. మార్చి నెలతో ఆర్థిక సంస్థ ముగుస్తున్నందున ఏప్రిల్, మే మాసాలలో ఆడిటింగ్ నిర్వహించి, ప్రతి సంవత్సరం జూన్ నెలలో లాభాల వాటా ఇవ్వాలన్నారు. జూన్ నెలలో లాభాల వాటా ఇవ్వడం వలన కార్మికులకు పిల్లల చదువుల భారం పడకుండా, కార్మికులకు ఉపయోగపడుతున్నాయని తెలిపారు. కార్మికుల నుండి ఏ విధంగా అయితే ముందే ఐటీ డబ్బులు ఏ విధంగా రికవరీ చేస్తున్నారో, అదే విధంగా యాజమాన్యం లాభాల వాటాను సైతం జూన్ నెలలోనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో సమావేశం అయ్యి, సింగరేణి లాభాల ఆడిటింగ్ వివరాలు తెలుపనున్న దృష్ట్యా, ఆ వివరాలతో పాటే లాభాల వాటాన్ని సైతం చెల్లించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు వెల్ది సుదర్శన్, ఎర్ర శ్రీనివాస్ రెడ్డి, ఏరియా నాయకులు చొప్పరి రామస్వామి, అశోక్ కుమార్, బిరుదుల ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు



## రివైజ్డ్ పెన్షన్, గ్రాట్యుటీ ఎప్పుడు చెల్లిస్తారు

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణి రిటైర్డ్ కార్మికులు 11వ వేజ్ బోర్డ్ వేతన ఒప్పందం ప్రకారం రివైజ్డ్ పెన్షన్, గ్రాట్యుటీ ఎప్పుడు చెల్లిస్తారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు వడ్లకొండ ఐలయ్య లు యాజమాన్యాన్ని ప్రశ్నించారు. మంగళవారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో పలువురు రిటైర్డ్ కార్మికులను కలుసుకొని ,వారి యోగక్షేమాలను, సమస్యలను విచారించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జూలై 1, 2021 నుండి అమలు కావలసిన 11వ వేజ్ బోర్డ్ 23 నెలల ఆలస్యంగా జూన్ 30, 2023 వరకు 23 నెలల ఆలస్యంగా ఒప్పందం జరుగగా, జూలై 1, 2021 నుండి జూన్ 30, 2023 వరకు వివిధ కారణాల రీత్యా ఇన్వాల్యుడేషన్, సర్వీస్ పూర్తి చేసి దిగిపోయిన కార్మికులకు ఇప్పటివరకు 11 వేజ్ బోర్డ్ ప్రకారం నూతన పెన్షన్ చెల్లించాల్సి ఉండగా, చెల్లించడం లేదని ఆరోపించారు. గతంలో యూనియన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ కార్మికుల సమస్యలపై యాజమాన్యానికి వినతి పత్రం అందించగా, స్పందించిన యాజమాన్యం రిటైర్డ్ కార్మికుల వివరాలను తీసుకొని మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు వారికి కొత్త పెన్షన్ ఇవ్వకుండా ఆలస్యం చేయడంతో పాటు పెన్షన్ ఆర్డర్లు సైతం ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు. అదేవిధంగా 20 లక్షల రూపాయల కన్నా తక్కువ గ్రాట్యుటీ వచ్చిన వారికి సైతం కొత్త బేసిక్ ప్రకారం లెక్కచేసి, మిగిలిన గ్రాట్యుటీ డబ్బులను సైతం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం సిఎంపిఎఫ్ అధికారులతో సమన్వయం చేసుకొని, నూతన రివైజ్డ్ పెన్షన్ ఆర్డర్లు ఇచ్చి, కొత్త పెన్షన్, పెన్షన్ ఏరియర్స్ లను వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిఎంపిఎఫ్, గ్రాట్యుటీ, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు, పెన్షన్ ఆర్డర్ కాపీలను రిటైర్మెంట్ రోజునే, గనుల పైన రిటైర్డ్ కార్మికులకు అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సారయ్య, సత్యనారాయణ, కొప్పుల రఘు, మహేందర్, కిష్టయ్య, రాము పాల్గొన్నారు.



## మున్నూరు కాపుల ఐక్యతను చాటాలి సంఘం ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ సభ్యులకు ఘన సన్మానం

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి మున్నూరు కాపులు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ప్రతిష్టమైన నాయకత్వం కలిగిన పట్టణంలో మున్నూరు కాపుల ఐక్యతను చాటాలని పట్టణ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్ట లక్ష్మణ్ పటేల్, ప్రధాన కార్యదర్శి పార్వతీ రాజిరెడ్డి పటేల్ లు పిలుపునిచ్చారు. పట్టణంలోని సంఘం పట్టణ అధ్యక్షుడు మిట్ట లక్ష్మణ్ స్వగృహంలో మంగళవారం పట్టణ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన కుల బాంధవుడు గాండ్ల సంజీవ్ తో పాటు కుల బాంధవుడు, జర్నలిస్ట్ యూనియన్ (డిజేఎఫ్) రాష్ట్ర నాయకుడు పార్వతీ రాజిరెడ్డి, పట్టణ ప్రెస్ క్లబ్ సభ్యులుగా ఎన్నికైన కుల బాంధవులు సకినాల శంకర్, మాదాసు కుమార్, జాడ క్రాంతి కుమార్ లను శాలువాలతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, మున్నూరు కాపులందరం కలిసి, కలిసికట్టుగా ఐక్యత కోసం పాటుపడడం వలనే, ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో మున్నూరు కాపుల ఐక్యత చాటుతున్న పరిణామాలను ఎన్నటికీ మరవకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాకం సంతోష్, గౌరవ అధ్యక్షులు పోలు కుమార్, సారం సతీష్, యువజన అధ్యక్షుడు తోట సురేందర్, నాయకులు దాసరి జనార్ధన్, పాదం రవీందర్, సాతిని శ్రీనివాస్, బద్రి సతీష్, కాసర్ల శ్రీనివాస్, బట్టు రాజ్ కుమార్, బొలిశెట్టి రాజయ్య, డాక్టర్ శంకర్, గాండ్ల రవీందర్, బైర వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని సాధిద్దాం

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి కుష్టు వ్యాధిపై అవగాహన పెంచుకొని, వ్యాధిగ్రస్తులు సరైన చికిత్స పొందుతూ, కుష్టు వ్యాధి రహిత సమాజాన్ని సాధిద్దామని ఎంఎల్హెచ్పి పాటిల్ శ్యామల పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని శంకర్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సండ్రోన్ పల్లి గ్రామంలో పట్టణ వైద్యాధికారి డాక్టర్ రమేష్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు వారాల కన్నా ఎక్కువ రోజులు దగ్గుతో బాధపడుతున్న వారికి కళ్లే పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్ధారణమైన వారికి ఉచితంగా మందులు అందజేస్తామని తెలిపారు అనంతరం ఋతుపరిశుభ్రత దినోత్సవ సందర్భంగా మహిళలకు రుతుక్రమం రోజుల్లో తీసుకోవాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం గ్లోరీ, హెల్త్ అసిస్టెంట్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ చంద్రశేఖర్, స్వప్న, తార, సరస్వతి, రజిత, కె పద్మ, సుజాత, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## బడుగుల ఆరాధ్య దైవం ఎన్టీఆర్
## ఘనంగా ఎన్టీఆర్ 101 జయంతి వేడుకలు

మందమర్రి మే 28: వార్త మిర్రర్ ప్రతినిధి తెలుగు రాష్ట్రాల్లో పేద, బడుగు, బలహీన వర్గాల ఆరాధ్య దైవం, మహనీయుడు ఎన్టీఆర్ అని తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు బి సంజయ్ కుమార్ తెలిపారు. ఎన్టీఆర్ 101వ జయంతి వేడుకలు మంగళవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలు వేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి, వేడుకలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సంజయ్ మాట్లాడుతూ,ఎన్టీఆర్ ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరిగే విధంగా ప్రతి ఒక్కరికి కూడు, గూడు అందేలా కృషి చేశారని,ఆడవారికి ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఒక రూపాయికే కిలో బియ్యం ఇచ్చి పేదల కోసమే పనిచేసిన మహా నాయకుడని, సింగరేణిలో సైతం పరుగు పందెం పెట్టి 3500 ఉద్యోగాలు కల్పించిన గొప్ప నాయకుడు ఎన్టీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి రెండు షరీఫా, పట్టణ ఇంచార్జ్ వాసాల సంపత్, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆర్ జయ, నాయకులు రాజేశ్వర్ రావు, జూపాక సంధ్య, కారం రాజు, విజయ్ గిరి శంకర్, హాకీమ్, కరిడే తిరుపతి, వడ్నాల సత్యనారాయణ, మాధవ్ రావు, గిర్నాల శ్రీనివాస్, హాబీబ్, సుగుణ, లక్ష్మీ, కమల, భాగ్య, నరసయ్య, రజిత, గోపాల్, రంగనాథ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే వివేక్ కు ఘన స్వాగతం

మందమర్రి మే 28 : వార్త మిర్రర్ ప్రతినిధిచెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి తన అమెరికా పర్యటనను పూర్తి చేసుకొని మంగళవారం శంషాబాద్ బాద్ ఏయిర్ పోర్ట్ కు విచ్చేసిన సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే వివేక్ ను శాలువాతో సన్మానించి పుష్ప గుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ విప్ నల్లాల ఓదెలు,రఘు నాథ రెడ్డి గుడ్ల రమేష్,దుర్గం నరేష్. పైడిమల్ల నర్సింగ్, నార్ల పూర్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు



## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి కుటుంబ
## సమేతంగా దర్శించుకున్న కాంగ్రెస్ నేత ఉప్పల లింగస్వామి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి లక్ష్మీ నరసింహస్వామిని కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి పెళ్లి రోజు సందర్భంగా కుటుంబ సమేతంగా ఉప్పల లింగస్వామి - విజయలక్ష్మి, కుమారులు, గౌతమ్ కుమార్, యశ్వంత్ కుమార్, కుటుంబ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ,కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్రంలో ఎన్నో గ్రామాలు గత ప్రభుత్వంలో అభివృద్ధి చెందాయని, అభివృద్ధికి నోచుకోని నా గ్రామాన్ని రాష్ట్రంలో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దే అవకాశాన్ని నాకు కల్పించాలని మనస్ఫూర్తిగా కోరుకున్నానని తెలిపారు, యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి,దివ్య క్షేత్రాన్ని కోమటిరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో అద్భుతంగా అభివృద్ధి చేస్తూ, స్వామివారి పరిసర ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి చేస్తుందని ,పాత లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని ఆ రోడ్లని మరింతగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి

# శ్రీశ్రీశ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయం లో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే బాలునాయక్


## అమ్మవారికి మొక్కుబడి చెల్లించుకున్న ఎమ్మెల్యే బాబు నాయక్



దేవరకొండ మే 28 వార్తా మిర్రర్ దేవరకొండ మండలం మర్రి చెట్టు తండ గ్రామ సమీపంలో ని కొలువు తీరిన శ్రీ శ్రీ శ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయం లో మంగళవారం నాడు దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ మాల్ గడ్డ ముత్యాలమ్మ దేవాలయం లో గతంలో నొక్కిన మొక్కుబడును తీర్చుకునేందుకు మంగళవారం నాడు ఆలయంలో అమ్మవారికి ప్రీతిప్రాయమైన నైవేద్యం,ప్రసాదంగా ఆయన మొక్కుబడి చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో గొప్ప చరిత్ర కలిగిన అనేక వందల సంవత్సరాల క్రితం తురస్సుల దండయాత్ర జరిగినప్పుడు రాజస్థాన్ నుండి తమ పూర్వికురాలైన నేనావత్ వంశానికి చెందిన నాయనమ్మ గోగిలి మాత సంతానం లేకపోవడంతో ఈ ప్రాంతంలో దైవ పూజలు నిర్వహించి దేవుని ప్రతిష్టించినదని ఆయన వారు తెలిపారు.తదనంతరం కొన్ని సంవత్సరాల తర్వాత ఆమెకు సంతానం కలగడంతో ఆసంతానమే నేనావత్ వంశంగా వృద్ధి చెందిందని ఆనాటి నుండి నేటి వరకు దేవాలయాన్ని సందర్శించి కోరిన కోరికలు తీర్చుకునే దేవాలయంగా ప్రసిద్ధికెక్కిందని వారు తెలిపారు ప్రతి సంవత్సరం ఉగాది తర్వాత దేవాలయాన్ని జన జాతర పేరిట అత్యంత వైభవంగా దేవరకొండ తో పాటు వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున భక్తులు దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి నైవేద్యం తో పాటు అమ్మవారి కింద ఉన్న శక్తులకు ఎముకల రూపంలో ఆనవాయితీగా పలహారాలు అందిస్తారని వారు పేర్కొన్నారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే బాలు నాయక్ శాలువా తో సత్కరించి వారికి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు, ఎంపీపీలు, మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# ఉత్తమ సేవలను అందించిన దాసరి రుణాదేవి కి సొసైటీ జాతీయ అవార్డు 2024

## అవార్డు నియామక పత్రాన్ని అందుకున్న దాసరి రుణాదేవి
## జూన్ 10న పూణేలో అవార్డు అందుకోనున్న రుణాదేవి






దేవరకొండ మే 28 వార్త మిర్రర్ ::దేవరకొండ పట్టణంలోని హనుమాన్ నగర్ చెందిన దాసరి రుణాదేవి షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహం, సంక్షేమ అధికారి, ఈమె సేవలు గతం 20 సంవత్సరాలగా ప్రభుత్వ ఉద్యోగా ఉండి ప్రభుత్వపరంగా ప్రజాసేవలో పేద విద్యార్థులకు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అన్ని వర్గాల విద్యార్థి, విద్యార్థులకు తనవంతుగా నిస్వార్థంతో సేవ చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం కంటే ముందు పీఏపల్లి మండలం, రాంపురం గ్రామ సర్పంచిగా ప్రజలతో మమేకమై గ్రామ అభివృద్ధికి తోడ్పడ్డారు.హాస్టల్ వార్డెన్ గా ప్రజాసేవలో ముందుండి సేవలందిస్తున్నారు. టీఎన్జీవో ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ప్రస్తుతం టీఎన్జీవో డివిజన్ అధ్యక్షులుగా సేవలందిస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఇటు టీఎన్జీవోస్ అధ్యక్షురాలుగా నిత్యం ప్రజల సమస్యపై పోరాటం చేసినందుకుగాను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ మరియు నల్లగొండ జిల్లా సెలెక్టెడ్ కమిటీ జిల్లా చైర్మన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ అవార్డును ఎన్నిక చేశారు. ఎన్నిక చేసినందుకుగాను కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డును హైదరాబాద్లోనే బహుజన సాహితీ అకాడమీ జాతీయ కార్యాలయంలో అందజేశారు. ఈ సంవత్సరం జూన్ 10వ తేదీన మహారాష్ట్రలోని పూణేల నిర్వహించే బహుజన రైటర్స్ నాలుగవ సమావేశం సందర్భంగా బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును అందజేయ నున్నట్టు తెలిపారు. వెస్టర్న్ ఇండియాలోని ఈ కాన్ఫరెన్స్ లో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, గోవా రాష్ట్రాల నుంచి సుమారు 500 మంది డెలిగేట్స్ హాజరవుతారని తెలిపారు. బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నాపై నమ్మకం ఉంచి అవార్డును సెలెక్ట్ చేసినందుకుగాను మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు సేవ చేస్తానని దాసరి రుణాదేవి తెలిపారు.

## ఘణపురం పెద్దమ్మ దేవాలయంలో నాటు తుపాకుల కలకలం




గుడిపల్లి మే 28 వార్త మిర్రర్ :దేవరకొండ నియోజకవర్గంలో మంగళవారం నాడు దేవాలయంలో నాటు తుపాకుల కలకలం రేపింది. గుడిపల్లి మండల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుడిపల్లి మండలం ఘనపురం గ్రామ సమీపంలో ఉన్న పెద్దమ్మ గుడిలో మూడు నాటు తుపాకులు లభ్యం అయ్యాయి అని వారు తెలిపారు. మంగళవారం నాడు ఉదయం ఆలయానికి వెళ్లిన పూజారి నాటు తుపాకులను చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారని తెలిపారు. దేవాలయానికి వెంటనే వెళ్ళి చూడగా పెద్దమ్మ గుడిలో మూడు నాటు తుపాకులు లభ్యమైనట్లు తెలిపారు. పంచనామా అనంతరం మూడు తుపాకులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇక్కడ లభ్యమైన తుపాకులు ఎవరో రహస్యంగా పెట్టారని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## అమ్మవారి భక్తులకు మజ్జిగ పంపిణీ చేసిన పట్టా ఫౌండేషన్

విశాఖపట్నం, వార్త మిర్రర్ చినవాల్తేరు గ్రామదేవత శ్రీ కనకదుర్గ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవము సందర్భంగా మంగళవారం భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య ఆశీస్సులతో మానవ సేవే మాధవ సేవ అనే స్ఫూర్తితో ఆవిర్భవించి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న శ్రీ పట్టాఫౌండేషన్ సభ్యులు భక్తులకు చల్లని మజ్జిగ, మరియు పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. చిన వాల్తేరు గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ధ్రునేత్ర కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా గత వారం రోజుల నుండి జరుగుతున్న అమ్మవారి ఉత్సవాల్లో శ్రీ పట్టా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పట్టా రమేష్ బాబు, ఫౌండేషన్ సభ్యులు బొడ్డేడ వెంకట లక్ష్మి, జి.దేముడుబాబు, ఆర్. భాస్కర్, దొడ్డి రమేష్, ఎస్.నాయుడు, పీతల తాతారావు నాయుడు తదితరులు పాల్గొని జాతర మహోత్సవానికి వచ్చిన భక్తులకు మజ్జిగ, మరియు పులిహోర విరివిగా పంపిణీ చేశారు.



## కూతురు పెళ్లి సమయానికి
## రూ. 35 లక్షలు కావాలా.? ఇలా చేయండి

ఈ పథకంలో చిన్న మొత్తం పొదుపు చేసుకుంటూ పోతుంటే భారీగా రిటర్న్లు పొందే అవకాశాన్ని కల్పించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ పథకంతో ఆడ బిడ్డల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయొచ్చు. ఈ పథకంలో పెట్టుబడి పెట్టే మొత్తంపై ట్యాక్స్ మినహాయింపు కూడా వర్తిచడం విశేషం. ఉదారహణకు మీ చిన్నారు పెళ్లికి లేదా, పై చదువుల కోసం..కూతురు పుట్టగానే చిన్నారి బంగారు భవిష్యత్తు కోసం పేరెంట్స్ ఎన్నో కలలు కంటారు. కొందరు ఉన్నత చదువులు చదివించి, విదేశాలకు పంపించాలని భావిస్తే. మరికొందరు చదువు పూర్తయిన తర్వాత మంచి సంబంధం చూసి పెళ్లి చేయాలని భావిస్తుంటారు. అయితే ఈ రెండు డబ్బులతో కూడుకున్న విషయమే. అందుకే చిన్నతనం నుంచే వారి కోసం సేవింగ్స్ చేస్తుంటారు.




## బ్రహ్మ కుమారి ఆధ్యాత్మిక
## మోమిరియల్ కవర్ ఆఫ్ పీస్ ను సందర్శించిన అవంతి

విశాఖ పట్నం వార్త మిర్రర్ మహారాణి పేట రాజయోగ మెడిటేషన్ సెంటర్ ఇంచార్జ్ శివలీల గారి ఆధ్వర్యంలో రాజాస్థాన్ లో ప్రసిద్ధి గాంచిన మౌంట్ అబూ బ్రహ్మ కుమారి అంతర్జాతీయ హార్మోనీ ప్రాంగణం లో ముఖ్య సేవా కేంద్రం ని అలాగే ప్రఖ్యాత యోగా సెంటర్ ను - ద్యాన మందిరం ను - సతీ సమేతంగా సందర్శించి ప్రశాంత ద్యాన మందిరంలో ఆత్మీయ ధ్యానంలో సతీ సమేతంగా పాల్గొని ఆద్యాత్మిక దీవెనలు తీసుకున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు అనంతరం ఆయన సతీ సమేతంగా ప్రజాపిత రాజాస్థాన్ మౌంట్ అబూ బ్రహ్మ కుమారిఅంతర్జాతీయ సేవా కేంద్రం ఇంచార్జ్ అయిన డా.మృత్యంజయ్ భాయ్కలుసుకోవడం జరిగిందిఅనంతరం అవంతి సందర్శన పై స్పందిస్తూ బ్రహ్మ కుమారి ఆధ్యాత్మిక ధ్యాన మందిరంలో ఆధ్యాత్మిక అయితేనేమి - ఆరోగ్త దాత్మికత అయిన యోగా శిక్షణ లో అయితేనేమి - బ్రహ్మ కుమారిసోదరీ మణులు తెల్లని వస్త్రాలు భక్తులకు దైవత్వం లో చూపించే ఆదరణ ఎనలేనివని,నా జీవితంలో ప్రథమ స్థానం దైవం కి ఆద్యాత్మికతకు ఇస్తానని నేను ఈ స్థాయికి ఎదిగానంటే దానికి దైవసంకల్పం తోడు అని,నా జీవితంఆధ్యాత్మికతకు ప్రజాసేవ కే అంకితం సకల మానవాళి సుఖ సంతోషాలతో ఉండాలన్నదే నా ఆకాంక్ష అంటూ మాట్లాడారు.



## కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి 101 వ జయంతి

విశాఖపట్నం వార్త మిర్రర్ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు శ్రీ బత్తి రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు గారి 101 వ జయంతి ఉత్సవాలు ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి మరియు కేక్ కట్ చేసి, ఎన్టీఆర్ గారు సినీ రంగంలో విశేషమైన పేరు ప్రఖ్యాతులు విశ్వమంతా వ్యాపింప చేశారని, అదేవిధంగా రాజకీయాల్లో ప్రవేశించిన వెంటనే 8వ లోక్ సభలో ప్రాంతీయ రాజకీయ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించింది, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రాంతీయ రాజకీయ పార్టీ అయిన టిడిపి 30 సీట్లు గెలుచుకుని రెండవ అతిపెద్ద పార్టీగా నిలిచింది, తద్వారా జాతీయ ప్రతిపక్ష పార్టీగా అవతరించిన మొదటి ప్రాంతీయ పార్టీగా ఘనత సాధించిందని, అదేవిధంగా దేశంలో ప్రప్రదముగా స్త్రీలకు ఆస్తి హక్కు ఎన్టీ రామారావు గారు కల్పించారని, రెవెన్యూ వ్యవస్థను ప్రక్షాళన చేశారని తెలియజేస్తూ, నేడు జగన్ ప్రభుత్వంలో రాజ్యాంగ వ్యవస్థలు పూర్తిగా ప్రజలకు రక్షణ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయి, అందుకు చక్కటి నిదర్శనం ప్రజలకు రక్షణ కల్పించలేని రాజ్యాంగ వ్యవస్థలు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి, ప్రజలపై తిరుగుబాటు చేసినవైసీపీ మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి రక్షణ వలయంగా ఏర్పడడమేనని, అదేవిధంగా రాజ్యాంగ వ్యవస్థలు పూర్తిగా మతిస్థిమితం లేకుండా వ్యవహరిస్తున్నాయని, ఇటువంటి తరుణంలో న్యాయవాదుల పాత్ర ప్రాముఖ్యమైనదని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమానికి టిడిపి ప్రధాన కార్యదర్శి పతివాడ గిరిధర్, ఉపాధ్యక్షులు కన్నూరు అప్పలనాయుడు, ధర్మాల దుర్గాప్రసాద్, బి.మీనా, ఎస్.సతీష్ కుమార్, పల్లా బాలాజీ, పొట్నూరు కిరణ్ కుమార్, వేణు సుబ్రహ్మణ్యం, వరప్రసాద్, నర్రా వెంకటరమణ, అనురాధ, సనపల రమేష్, లక్ష్మి, కుంద్రుపు అచ్చం నాయుడు, శ్రీనివాస్, రాజారావు, శ్రీధర్ మణికంఠ, భానుజీ, మిత్తిపాటి జగదీష్, సుమతి, సునీత, సాయి , తోపాటు ఈ కార్యక్రమానికి అనేక మంది న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.



# సెప్టెంబర్‌లో గేమ్‌ఛేంజర్

రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమా ఎప్పుడు విడుదల అవుతుంది? అనేది మొన్నటివరకూ మిలియన్ డాలర్ల ప్రశ్న. కనీసం ట్రైలర్ అయినా విడుదల చేస్తే బావుండని అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు. మొన్నామధ్య పాట విడుదల చేయనున్నట్టు వార్తలొచ్చాయి. మళ్లీ ఏమైందో ఏమో.. చడీచప్పుడూ లేదు. ఎట్టకేలకు 'గేమ్‌ఛేంజర్' సినిమాకు సంబంధించిన అప్‌డేట్‌ను నిర్మాత దిల్‌రాజు రివీల్ చేశారు. ఆయన 'సలార్' సినిమా చూసి వస్తూ, మెగా అభిమానులకు చిక్కారు.వారు అడగడంతో 'గేమ్‌ఛేంజర్'ని వచ్చే ఏడాది సెప్టెంబర్‌లో విడుదల చేయనున్నట్టు ఆయన తెలియజేశారు. మెగా అభిమానులకు ఇది పెద్ద శుభవార్తే. రామ్‌చరణ్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న చిత్రం 'గేమ్‌ఛేంజర్'. దక్షిణాది దిగ్దర్శకుడు శంకర్ సామాజిక అంశాల సమాహారంగా, వాణిజ్యఅంశాల మేలుకలయికగా 'గేమ్ ఛేంజర్' సినిమాను రూపొందిస్తున్నారు. రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేస్తున్న ఈ సినిమాలో కియారా అద్వానీ, అంజలి కథానాయికలు. ఎస్.జె.సూర్య, శ్రీకాంత్, సునీల్ కీలక పాత్రధారులు.



# అవన్నీ హింసను ప్రేరేపిస్తున్నాయని అనగలమా?

'సినిమా ఎలా ఉంటుందో ట్రైలర్, టీజర్ చెబుతున్నాయి. నచ్చిన జానర్‌ని ఎంచుకొని జనాలు సినిమాలు చూస్తున్నారు. ఇక్కడ ఎవరి అభిరుచి వారిది. మాస్ సినిమాలు ఎక్కువ మందికి ఇష్టం. కాబట్టి ఆ తరహా సినిమాలు ఆడుతున్నాయి. అంతేతప్ప సినిమాలు జనాల మైండ్‌సెట్‌ని మార్చడంలేదు. మాస్ సినిమాలు చూడటం హింసను ప్రేరేపించడం కాదు. మాస్ సినిమాలు హింసను ప్రేరేపించవు' అని శ్రుతిహాసన్ అంటున్నది. ఆమె నటించిన 'సలార్' సినిమా వసూళ్లలో దూసుకుపోతున్నది. ఈ నేపథ్యంలో సినిమాపై వస్తున్న నెగెటివ్ కామెంట్లకు ఆమె సమాధానమిచ్చింది. 'ఏది చూడాలో.. ఏది వినాలో జనాలకు తెలుసు. ఎవరికి నచ్చినవి వాళ్లు చూస్తారు. 'సలార్' అందరికీ నచ్చుతుంది. అందుకే చూస్తున్నారు. చూసిన ప్రతి ఒక్కరూ బయటకొచ్చి ప్రభాస్‌లా ఫైట్స్ చేయరు కదా. ఆ మాటకొస్తే మన పురాణాల్లోనే హింస ఉంది. అవన్నీ హింసను ప్రేరేపిస్తున్నాయని అనగలమా?' అంటూ ప్రశ్నించింది శ్రుతిహాసన్. ఈ ఏడాది ఆమె నటించిన వాల్తేరువీరయ్య, వీరసింహారెడ్డి, సలార్ సినిమాలు బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఈ ఏడాది మూడు హిట్స్ అందుకున్న ఏకైక హీరోయిన్ శ్రుతిహాసన్ కావడం విశేషం.



# 1940 నేపథ్యంలో..

ధనుష్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'కెప్టెన్ మిల్లర్'. అరుణ్ మాథేశ్వరన్ దర్శకుడు. జి.శరవణన్, సాయి సిద్ధార్థ్ నిర్మాతలు. ధనుష్ కెరీర్‌లోనే భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. గురువారం ఈ చిత్రంలోని 'క్రీనీడలే..'అంటూ సాగే రెండో పాటను విడుదల చేశారు. జీవీ ప్రకాష్ స్వరపరచిన ఈ పాటకు రాకేందుమౌళి సాహిత్యాన్ని అందించారు. జావేద్ అలీ ఆలపించారు. ఈ పాటలో ధనుష్, ప్రియాంక అరుళ్ మోహన్ కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. '1930-40 నేపథ్యంలో పీరియాడిక్ ఫిల్మ్‌గా తెరకెక్కిస్తున్నాం. టీజర్‌కు జాతీయ స్థాయిలో పేరొచ్చింది. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం' అని చిత్ర బృందం పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: సిద్ధార్థ నుని, నిర్మాణ సంస్థ: సత్యజ్యోతి ఫిల్మ్స్, రచన-దర్శకత్వం: అరుణ్ మాథేశ్వరన్.



# షారుక్ హ్యాట్రిక్

బాలీవుడ్‌లో ఈ ఏడాది భారీగా అచ్చొచ్చిన నటుడు ఎవరని అడిగితే షారుక్ ఖాన్ పేరే వినిపిస్తుంది. కొన్నాళ్లుగా సరైన హిట్ లేక సతమతమవుతున్న కింగ్ ఖాన్ 2023లో హ్యాట్రిక్ విక్టరీ సొంతం చేసుకున్నాడు. 'పఠాన్', 'జవాన్' చిత్రాలు బాక్సాఫీస్ రికార్డులు తిరగరాశాయి. తాజాగా విడుదలైన 'డంకీ' కూడా సూపర్ హిట్ కావడంతో షారుఖ్ అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. ఈ ఏడాది జనవరి 25న విడుదలైన 'పఠాన్' వరల్డ్ వైడ్‌గా సుమారు రూ.1,065 కోట్లు రాబట్టింది. సెప్టెంబర్ 7న విడుదలైన 'జవాన్' సినిమా 'పఠాన్'ను మించి కలెక్షన్లు కొల్లగొట్టింది. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ. 1,150 కోట్లు వసూలు చేసింది. ఈ నెల విడుదలైన 'డంకీ' కూడా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకొని షారుఖ్‌కు హ్యాట్రిక్ విక్టరీని కట్టబెట్టింది. ఈ సినిమా కూడా వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని సినీపండితుల విశ్లేషణ. 'సలార్' సినిమా విడుదలతో 'డంకీ' కలెక్షన్లు కొంత తగ్గినా.. వెయ్యి కోట్లు గ్యారెంటీ అని చెబుతున్నారు.



# హాలీవుడ్ నటులతో కన్నప్ప

మంచు విష్ణు నిర్మిస్తూ.. నటిస్తున్న భక్తిరసాత్మక చిత్రం 'కన్నప్ప'. మహాపుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తి స్థలపురాణం ఆధారంగా ముఖేష్‌కుమార్‌సింగ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో మోహన్‌బాబు, మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్, ప్రభాస్ ప్రత్యేకపాత్రలు పోషిస్తుండటం విశేషం. న్యూజిల్యాండ్‌లో 90రోజుల పాటు జరిగిన చిత్రీకరణతో తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ సందర్భంగా నిర్మాత, నటుడు డా.మోహన్‌బాబు తన ఎక్స్(ట్విటర్) ద్వారా షెడ్యూల్ విశేషాలు తెలిపారు. 'న్యూజిలాండ్‌లో తొలి షెడ్యూల్ పూర్తయింది. ఈ చిత్రంలో 600 మంది హాలీవుడ్ నటులు కూడా నటించారు. థాయిలాండ్, న్యూజిలాండ్‌కు చెందిన సాంకేతిక నిపుణులు ఈ సినిమాకు పనిచేశారు. 90రోజుల పాటు అద్భుతమైన లొకేషన్స్‌లో ఆ పరమేశ్వరుడు, షిర్డీసాయినాథుని ఆశీస్సులతో అనుకున్నది అనుకున్నట్టుగా దిగ్విజయంగా తొలి షెడ్యూల్‌ని పూర్తి చేసుకొని మన దేశానికి తిరిగి వస్తున్నాం' అని ప్రకటించారు మోహన్‌బాబు.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035 T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-5-565, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035, Editor : B. Sridhar Yadav + 918121529009, RNI.No. APTEL/2013/51038